## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు అంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :176 ఆదివారం, జనవరి 26, 2025 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




# 4 పథకాలు నేడే షురూ

## రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభం


- ప్రతి మండలంలో ఒక గ్రామంలో కార్యక్రమం
- చంద్రవంచలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పలుచోట్ల మంత్రులు
- ఆ గ్రామాల్లో 100% లబ్ధిదారులకు వెంటనే మంజూరు
- మార్చి 31లోగా నాలుగు పథకాలు పూర్తిగా అమలు
- మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షలో నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్టు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని.. తొలిరోజున ఆ గ్రామంలో పూర్తి శాచురేషన్ పద్ధతిలో పథకాలను వర్తింపజేయనున్నట్టు వెల్లడించారు. లక్షల్లో వచ్చిన దరఖాస్తులన్నీ పరిశీలించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలను ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని.. దీనిపై ఎలాంటి పరిమితి లేదని చెప్పారు. ఈ మొత్తం ప్రక్రియను మార్చి 31 కల్లా

(మిగతా 2వ పేజీలో)

# బాలకృష్ణకు పద్మభూషణ్, మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ

కళలరంగంలో బాలకృష్ణను వరించిన పద్మభూషణ్ .. ప్రజావ్యవహారాల్లో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ








తెలుగు సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు పద్మ అవార్డు ప్రకటించింది. కళల రంగంలో బాలకృష్ణకు (ఏపీ) పద్మభూషణ్ అవార్డు వచ్చింది. తెలంగాణ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను (ప్రజావ్యవహారాలు) పద్మశ్రీ వరించింది. మిరియాల అప్పారావు (కళలు–ఏపీ), కేఎల్ కృష్ణ (సాహిత్యం–ఏపీ), మాడుగుల నాగఫణిశర్మ (కళలు–ఏపీ), పంచముఖి రాఘవాచార్య (సాహిత్యం–ఏపీ) పద్మశ్రీ అవార్డు వచ్చాయి. కన్నడ నటుడు అనంతనాగ్‌కు (కళలు), తమిళ నటుడు అజిత్ కుమార్ (కళలు), తమిళ సీనియర్ నటి శోభనకు(కళలు), మహారాష్ట్రకు చెందిన శేఖర్ కపూర్ (కళలు), కేరళ హాకీ క్రీడాకారుడు శ్రీజేష్, ఢిల్లీకి చెందిన బబేక్ దేబ్రయ్ (సాహిత్యం), మహారాష్ట్రకు చెందిన మనోహర్ జోషి (ప్రజావ్యవహారాలు), బీహార్ నుంచి సుశీల్ కుమార్ మోదీ (ప్రజావ్యవహారాలు) పద్మభూషణ్ వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం 139 మందికి పద్మ పురస్కారాలు ప్రకటించింది. ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు వచ్చాయి.

# రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వర్తిస్తాం


## హైకోర్టు కొత్త జడ్జీలుగా రేణుక, నర్సింగ్‌రావు, తిరుమలాదేవి, మధుసూదన్‌రావు ప్రమాణస్వీకారం

## ప్రమాణం చేయించిన ఏసీజే జస్టిస్ సుజోయ్‌పాల్




హైదరాబాద్: రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహిస్తామని హైకోర్టు కొత్త జడ్జీలు రేణుక యార, నర్సింగ్‌రావు నందికొండ, తిరుమలాదేవి ఈద, మధుసూదన్‌రావు బొబ్బిలి రామయ్య ప్రమాణం చేశారు. హైకోర్టు ఆవరణలోని ఫస్ట్ కోర్టు హాల్‌లో శనివారం ఉదయం 10.45 గంటలకు నలుగురితో న్యాయమూర్తులుగా తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ సుజోయ్‌పాల్ ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత వీరిని న్యాయమూర్తులుగా నియమిస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వులను రిజిస్ట్రార్ జనరల్ ఎస్.గోవర్ధన్‌రెడ్డి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, అదనపు సొలిసిటర్ జనరల్ బి.నరసింహశర్మ, అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి, పీపీ పల్లె నాగేశ్వర్‌రావు, బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నర్సింహారెడ్డి, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ గాడి ప్రవీణ్‌కుమార్, హెచ్‌సీఏఏ అధ్యక్షుడు ఎ.రవీందర్‌రెడ్డి, రిజిస్ట్రార్లు, ఏఏజీలు, కోర్టు సిబ్బందితోపాటు కొత్త న్యాయమూర్తుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. వీరి నియామకంతో హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. ఇంకా 12 ఖాళీలున్నాయి. తెలంగాణ హైకోర్టుకు న్యాయమూర్తులుగా ఈ నలుగురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం ఈనెల 11న సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. వీరంతా 2012లో జిల్లా జడ్జిగా ఎంపికైన వారే

(మిగతా 2వ పేజీలో)



# పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం: సీఎం చంద్రబాబు

- రానున్న రోజుల్లో ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతాయన్న చంద్రబాబు
- గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముందుకెళుతున్నామన్న సీఎం
- అగ్రిటెక్, మెడ్‌టెక్ రంగాలపై బిల్ గేట్స్ తో చర్చించినట్లు వెల్లడి
- పెట్టుబడులకు నెట్‌వర్క్ చేయడానికి దావోస్ పర్యటన ఉపయోగపడిందని వ్యాఖ్య
- దావోస్ పర్యటన వివరాలు వెల్లడించిన చంద్రబాబు

ఏపీకి భారీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన కొనసాగింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా నాలుగు రోజుల పాటు ఆయన ప్రఖ్యాత కంపెనీల ఈసీఓలు, ఛైర్మన్లతో వరుస భేటీలు నిర్వహించారు. ఈరోజు దావోస్ పర్యటన వివరాలను సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మీడియాకు వివరించారు. దావోస్ పర్యటన విజయవంతమైందన్న సీఎం.. విధ్వంసమైన ఏపీని

(మిగతా 2వ పేజీలో)

# భారత్‌కు ఇండోనేషియా అధ్యక్షుడు.. ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు



ఢిల్లీ: ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో శనివారం భారత్‌కు చేరుకున్నారు. ఆయనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మోదీ, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో సమావేశం అయ్యారు. రాజకీయ భద్రత, రక్షణ, వాణిజ్య సహకారం, ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో నాలుగో వ్యక్తి. భారత్, ఇండోనేషియా మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. సముద్ర భద్రత, సైబర్ భద్రత, ఉగ్రవాద నిరోధం, తీవ్రవాద నిర్మూలన రంగాలలో సహకారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని ఇరు దేశాలు ఒప్పందాలు చేసుకున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించాయి. సమావేశం అనంతరం ఇరుదేశాల నేతలు మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ఇండోనేషియా కీలక భాగస్వామి అన్న మోదీ.. 10 సభ్య దేశాలు కలిగిన ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేషియాకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు ఇండోనేషియా కూడా సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు సుబియాంటో అన్నారు. ఫిన్‌టెక్, ఏఐ, ఐవోటీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

# 4 పథకాలు నేడే షురూ



పూర్తి చేయునున్నట్టు తెలిపారు. పథకాల అమలుకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి శనివారం పలువురు మంత్రులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం సచివాలుయంలో సహచర మంత్రులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి సమావేశం వివరాలను వెల్లడించారు.

### అర్హత ఉన్న అందరికీ పథకాలు..

"లక్షల మంది తమ పేర్లు లేవంటూ గ్రామసభల్లో దరఖాస్తులు పెట్టుకోవడంతో పరిశీలన కోసం మార్చి వరకు సమయం పడుతుంది. ఈ ప్రక్రియలో ఏ ఒక్కరూ మిగిలిపోరు. రైతు భరోసా కింద వ్యవసాయియోగ్యమైన ప్రతి ఎకరానికి సాయం చేస్తాం. ఉపాధి హామీ పథకం కింద ఏడాదిలో కనీసం 20 రోజులు పనిచేసిన కూలీలను గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేస్తాం. షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహిస్తున్నాం. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన లక్షలాది దరఖాస్తులను క్రోడీకరించి అర్హత ఉన్న వారందరికీ ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన పరమ పవిత్రమైన రోజు కావడంతో ఈ ఉదాత్తమైన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం.." అని భట్టి తెలిపారు. ఈ ఆనందాన్ని రాష్ట్ర ప్రజలందరితో పంచుకోవాలని ఈ ప్రకటన చేస్తున్నామన్నారు. తనతో సహా సీఎం, మంత్రులు స్వయంగా గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. భూమి లేని కూలీలందరూ ఉపాధి హామీ పనులకు వెళ్తారని ఓ ప్రశ్నకు బదులుగా భట్టి పేర్కొన్నారు.

### 70శాతానికిపైగా జనాభాకు సన్నబియ్యం: ఉత్తమ్

ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2.30 గంటల మధ్య నాలుగు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో అర్హులందరికీ పథకాలను అందిస్తామన్నారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గతంలో దరఖాస్తులిచ్చినా, సామాజిక ఆర్థిక సర్వే, గ్రామసభ, ప్రజాపాలనలో ఇచ్చినా అర్హత ప్రకారం పరిశీలించి రేషన్‌కార్డులు ఇస్తామని చెప్పారు. స్వతంత్ర భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో ఆహార భద్రత కల్పించడానికి చొరవ తీసుకోలేదన్నారు. గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలన్నింటికీ ఆహార భద్రత కల్పించాలని నిర్ణయం తీసుకున్నమని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులిచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్న బియ్యాన్ని ఇస్తామని.. రాష్ట్ర జనాభాలో 70%-%72శాతం మందికి ప్రతి నెలా ఉచితంగా ఇవ్వబోతున్నాని తెలిపారు.

### రబీకి ముందే రైతు భరోసా..: తుమ్మల

తమ సర్కారు ఒకే ఏడాదిలో రైతుల ఖాతాల్లో రూ.40 వేల కోట్లను నేరుగా జమ చేసిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చెప్పారు. రబీ సీజన్‌కు ముందే వ్యవసాయం చేసే ప్రతి ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్ధానాన్ని నెరవేర్చబోతున్నామని తెలిపారు.

### అనర్హులకు ఇళ్లు ఇస్తే రద్దు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఎక్కడైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లను ఇస్తే వాటిని రద్దు చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. అనర్హులు లబ్ధిపొంది ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. ఎక్కడా అవినీతి, పైరవీలకు స్థానం లేకుండా పేదలను గుర్తించి ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని 606 మండలాల్లోని ప్రతి గ్రామంలో ఇళ్లను ఇవ్వబోతున్నామని, ఇది నిరంతర ప్రక్రియగా జరుగుతుందని తెలిపారు. అర్హులైన వారందరికీ జనవరి 26న ఒకేసారి పథకాలను ఇవ్వాలని అనుకున్నామని.. కానీ గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించాల్సి ఉండటంతో తొలుత ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఇవ్వాలని నిర్ణయించామని వివరించారు. గ్రామసభల్లో కొంత మంది, కొన్ని రాజకీయ పార్టీలు దురుద్దేశపూర్వకంగా ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని కుట్రలు పన్నాయని ఆరోపించారు. పథకాలను పూర్తిస్థాయిలో ఎప్పుడు, ఎక్కడ అమలు చేస్తారన్న షెడ్యూల్‌ను ఫిబ్రవరి మొదటి వారంలో ప్రకటిస్తామని తెలిపారు.

# పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం: సీఎం చంద్రబాబు

గాడిలో పెడుతున్నామన్నారు. కేవలం 7 నెలల్లోనే ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించామని పేర్కొన్నారు. త్వరలోనే ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాబోతున్నాయని తెలిపారు. భవిష్యత్ లో ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా తయారుచేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

### నాడు ఐటీ.. నేడు ఏఐ

తాను 4వ సారి సీఎం అయ్యాక ఏపీ బ్రాండ్ ను ప్రపంచమంతా ప్రమోట్ చేస్తున్నానని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, అనుకూలతలను వివరిస్తున్నానని చెప్పారు. దావోస్ పర్యటనలో 27 సమావేశాల్లో పాల్గొన్నానని చెప్పారు. 4 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులు, 3 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరైనట్లు తెలిపారు. మంత్రులు లోకేశ్, భరత్... 33 మీటింగ్స్ లో పాల్గొన్నారని చంద్రబాబు చెప్పారు. అలాగే లోకేశ్ 5 రౌండ్ టేబుల్స్, 4 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారని తెలిపారు. కాంగ్రెస్ సెషన్ లో ఎనర్జీ, ఏఐ గురించి చర్చించామన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులతో కలిసి అడ్రస్ చేశామని తెలిపారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. ఏపీని పెట్రో కెమికల్ హబ్ గా తయారుచేసే అంశంపై చర్చించామన్నారు. ఏపీకి విశాలమైన సముద్రతీరం ఉంది. దాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై దృష్టి పెట్టామని సీఎం తెలిపారు.

### పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ

రాబోయే రోజుల్లో ఏపీకి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. ఈసారి దావోస్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, నేచర్ ఫామింగ్, ఏఐ, డీప్ టెక్ గురించే అందరూ మాట్లాడారు. ప్రపంచంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఒక చోట కలిసే కేంద్రం దావోస్. సివిల్ ఏవియేషన్ జ్యూరిక్, పెట్రోలియమ్ గ్యాస్ మలేషియన్ కంపెనీ, డీపీ వరల్డ్, ఏపీ మోలార్, మెరెస్క్, డెమెన్ హెూల్డింగ్ బీవీ, గ్లోబల్ హెడ్, వాల్ మార్ట్ , పెప్సికో వంటి కంపెనీల ప్రతినిధులను కలిశాను. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. అమరావతిలో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను వివరించాము. రూ. 96 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ను బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. అనకాపల్లి దగ్గర రూ. 1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. అలాగే రూ. 1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. కాకినాడ కేంద్రంగా గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయబోతోన్నాము. గ్రీన్ ఎనర్జీలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నాము. సీఐఐ, ఐఎండీ సహకారంతో అమరావతిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాము. సింగపూర్ లో బిజినెస్ స్కూల్ లో ఐఎండీ బెస్ట్ యూనివర్సిటీ, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థలను వారే మన అమరావతికి తీసుకొస్తారు. న్యాచురల్ ఫామింగ్ లో ఏపీ దేశానికే నమూనాగా తయారుచేయాలని ప్రణాళిక సిద్ధం చేశామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

### ప్రధాని మోదీ నాయకత్వంలో బలమైన శక్తిగా భారత్

భవిష్యత్ లో మనదేశానికి ప్రపంచ వ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోంది. యువత మనకు అదనపు బలం. జీడీపీ వృద్ధిరేటులోనూ మన దేశం సుదీర్ఘ కాలం అగ్రస్థానంలో నిలవబోతోంది. ఆనాడు హైటెక్ సిటీని 14 నెలల్లో కట్టాము. నేటికీ ఐటీ అంటే హైటెక్ సిటీనే. సైబరాబాద్ నగరాన్నే నిర్మించాం. ఆనాడు మేము మీడియా సిటీ మొదలుపెడితే మీరు హైటెక్ సిటీ నిర్మించారని దుబాయ్ లో కొందరు పారిశ్రామిక వేత్తలు గుర్తుచేశారు. 1995 ఐటీ... 2025లో ఏఐ అని నేను దావోస్ లో చెప్పాను. ఆనాడు నేను ప్రపంచమంతా తిరిగి ఐటీ గురించి చెప్పి హైదరాబాద్ కు కంపెనీలు తీసుకొచ్చాను. హైస్కూళ్లు లేని రంగారెడ్డి జిల్లాలో 200 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాను. దీని వల్ల చదువుకున్న యువత వచ్చారు. అవకాశాలు వచ్చాయి. ఐటీలో శిక్షణ ఇస్తూనే ఇంగ్లీషులోనూ శిక్షణ ఇప్పించాము. ఉద్యోగం అడగటం కాదు... ఉద్యోగం ఇచ్చే స్థాయికి రావాలని నేను ఆనాడు మన వాళ్లకు చెప్పాను. నేను జ్యూరిచ్ కి వెళ్లినప్పుడు 12 దేశాల నుంచి 600 మంది తెలుగువారు వచ్చారు. వారిలో 30 శాతం పారిశ్రామికవేత్తలే. అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం మన తెలుగువారికే వస్తోంది. అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు కాగా మన వారిది లక్షా 20 వేల డాలర్లు. మన తెలుగు అమెరికాలో 12వ భాష. 100 దేశాల్లో తెలుగువారు ఉన్నారు. రాబోయే ఐదేళ్లలో అన్ని దేశాల్లో మనవారే ఉంటారు. 2047నాటికి వెల్త్ లో మన దేశం అగ్రభాగంలో నిలవనుంది. అందులో 30 శాతం మన తెలుగువారే ఉంటారు. సాధారణమైన వ్యక్తులను అసాధారణమైన వ్యక్తులుగా తయారుచేసేందుకు నేను ప్రయత్నిస్తున్నాను. ప్రపంచానికి సేవలందించే హబ్ గా ఇండియా తయారుకాబోతోంది. విజయవాడలో కూర్చునే గ్లోబల్ స్థాయిలో పనిచేసే రోజులు రాబోతున్నాయి. నేను విదేశాల్లో ఉన్న మన తెలుగువారికి ఒకటే చెప్పాను. అక్కడే ఉండి పనిచేస్తూ స్వదేశానికీ సేవలు చేయాలని చెప్పాను. గ్రామాల్లో విప్లవం మొదలైంది. విదేశాల్లో ఉంటున్న పిల్లలు సొంతూరు వస్తే ఉండటానికి మంచి ఇళ్లు కడుతున్నారు.

### విధ్వంసం నుంచి వికాశం వరకూ

ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి 7 నెలల్లో ఊహించని ప్రగతి సాధించాము. మన రాష్ట్రాన్ని పెట్రో హబ్ గా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాము. మ్యానుఫ్యాక్చరింగ్ లో గ్రీన్ ఎనర్జీ వినియోగం పెంచాల్సి ఉంది. ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. దావోస్ లో గూగుల్ హెడ్ తో మాట్లాడాము. అలాగే టీసీఎస్ రాకతో విశాఖలో ఐటీ విప్లవం వస్తుంది. 10 వేలమందికి ఉద్యోగ, ఉపాధి లభించనుంది. కేంద్ర సహకారంతో రాష్ట్రం ముందుకెళ్తోంది. అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. రైల్వే జోన్ కు ప్రధాని శంకుస్థాపన చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 13,500 కోట్ల ప్యాకేజీని కేంద్రం ఇచ్చింది. 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళ్తున్నాము. 2025-26లో జీఎస్ డీపీ 15 శాతం వృద్ధి చెందితే రాష్ట్ర సంపద రూ. 18.47 లక్షల కోట్లకు చేరుతుంది. సామాన్యుల ఆదాయం పెంచి, మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా ముందుకుపోతున్నాము. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదల అభివృద్ధికి పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాము. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా పాలన అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

### వ్యవస్థలను నాశనం చేసి మాపై విమర్శలా?

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వాళ్లు తమను విమర్శిస్తున్నారని చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో రూ.1000 కోట్ల ప్రాజెక్టయినా తెచ్చారా అని ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం దావోస్ వెళితే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక వ్యక్తి మీద కోపంతో ఒక వ్యవస్థను నాశనం చేయడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని చంద్రబాబు తెలిపారు. సింగపూర్ ప్రభుత్వానికి నేటికీ విశ్వసనీయత ఉందన్నారు. అమరావతికి అడగగానే మాస్టర్ ప్లాన్ ఉచితంగా తయారుచేసిచ్చారని సీఎం గుర్తు చేశారు. కానీ వారి మీద కేసులు పెట్టి వేధించారని దుయ్యబట్టారు. అమరావతి బ్రాండ్ నాశనం చేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో యూబీఎస్ జీసీసీ

## 1,800 మందికి ఉద్యోగ అవకాశాలు



హైదరాబాద్: అంతర్జాతీయంగా వాణిజ్య సేవల్లో పేరొందిన స్విస్ బ్యాంకర్ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. తద్వారా అంతర్జాతీయంగా వాణిజ్య సేవల్లో హైదరాబాద్ స్థానం మరింత బలోపేతం కానున్నది. జూరిక్ ఇన్నోవేషన్ పార్కులో శుక్రవారం రాత్రి స్విట్జర్లాండ్ ఇన్నోవేషన్ కాన్ఫెడరేషన్ ఏర్పాటు చేసిన సదస్సులో యూబీఎస్ ఇండియా చైర్మన్ హెరాల్డ్ ఎగ్గర్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధంబాబుతో భేటీ అనంతరం ఈ మేరకు ప్రకటన చేశారు. హైదరాబాద్‌లో యూబీఎస్ సంస్థ కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తూ వచ్చే రెండేళ్లలో మరో 1,800 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. ఐటీ, వాణిజ్య సేవల్లో తెలంగాణను సమీప భవిష్యత్తులో అంతర్జాతీయంగా అగ్రస్థానంలో నిలపడంతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేస్తుందని యూబీఎస్ ప్రకటించింది. 'దేశంలోని జీసీసీల్లో 11 శాతం హైదరాబాద్‌లోనే ఉన్నాయి. పెట్టుబడులకు అనుకూలత, సాంకేతిక వాతావరణం, అత్యాధునిక మౌలిక వసతులు తదితరాల మూలంగా జీసీసీల ఏర్పాటుకు నగరం అత్యంత అనుకూలంగా మారుతోంది'అని మంత్రి శ్రీధర్‌బాబు ఈ సందర్భంగా ప్రకటించారు. గత ఏడాది మార్చిలో భారత్, ఎఫ్టా దేశాలు (స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్, లీషెన్‌స్టీన్) నడుమ కీలకమైన ట్రేడ్ అండ్ ఎకానమీ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్ (టెపా) పేరిట స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా ఎఫ్టా దేశాలు భారత్‌లో వచ్చే 15 ఏళ్లలో పది లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా 100 బిలియన్ యూరోలను పెట్టుబడిగా పెడతాయి. టెపా ఒప్పందంపై అవగాహన కలిగించడంతో పాటు తెలంగాణలో స్విస్ కంపెనీల పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా తాజాగా స్విట్జర్లాండ్ ఇన్నోవేషన్ కార్పొరేషన్ సదస్సు జరిగింది. ఈ సదస్సులో స్విస్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, స్విస్ ఇండియా పార్లమెంటరీ గ్రూప్ ప్రెసిడెంట్ నికోలస్ గగ్గర్, భారత్‌లో స్విట్జర్లాండ్ రాయబారి మాయా టిసాఫీతో పాటు 40కి పైగా స్విస్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ తరపున పెట్టుబడుల ప్రోత్సాహక విభాగం ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, టీజీఐపీసీ సీఈఓ మధుసూదన్, లైఫ్‌సైన్సెస్ విభాగం డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని ఫొటో పెడితేనే నిధులు..

**రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లపై ప్రధాని ఫొటో ఉండాల్సిందే**

**లేకపోతే కేంద్రం నిధులు నిలిపివేసి, లబ్దిదారులకు నేరుగా అందిస్తాం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**

**సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన కరీంనగర్ మేయర్ సునీల్‌రావు**

కరీంనగర్: 'కేంద్రం ఇచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పథకాలకు మళ్లిస్తున్నాయి. గతంలో నేను నిలదీయడం వల్ల వరంగల్, కరీంనగర్ స్మార్ట్‌సిటీ నిధులను గత ప్రభుత్వం విడుదల చేసింది. ఇకపై కేంద్ర నిధులతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు, అలాగే రేషన్‌కార్డులపై సీఎంతోపాటు ప్రధాని ఫొటో తప్పకుండా ఉండాల్సిందే. లేకపోతే ఆయా పథకాలకు నిధులు నిలిపివేస్తాం'అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో నగర మేయర్ సునీల్‌రావు, పలువురు కార్పొరేటర్లు బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, కేంద్రం ఇచ్చే నిధులతో అమలయ్యే పథకాలకు ప్రధాని ఫొటోను వాడకుంటే తామే లబ్దిదారులకు నేరుగా నిధులు ఇచ్చేలా ఆలోచన చేస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగంలో ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్‌పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్‌రెడ్డికి గురువు కేసీఆరేనని, అందుకే.. ఆయన బాటలోనే రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. 'సీఎం రేవంత్ బీఆర్ఎస్ నేతలను తొలుత కేసులతో భయపెట్టి, ఆపై కాంగ్రెస్ అధిష్టానానికి డబ్బులు ఇవ్వగానే.. వాటిని పక్కనబెడుతున్నారు. గతంలో పెట్టిన కేసులన్నీ ఇలాగే నీరుగార్చారు'అని ధ్వజమెత్తారు.

### కంపెనీలు, నిధులపై శ్వేతపత్రం ప్రకటించాలి

'పార్టీలకు చందాలిచ్చిన గ్రీన్‌కో లాంటి సంస్థపై ఏసీబీ దాడులు చేయడం రాష్ట్రానికి నష్టం. ఫలితంగా పలు కంపెనీలు రాష్ట్రం నుంచి తరలివెళ్తున్నాయి. అసలు 2014 నుంచి రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు, నిధులు, కల్పించిన ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి. రాష్ట్రానికి కేంద్రం ఎన్ని నిధులిచ్చినా.. కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు ఇచ్చినా, ఏ కార్యక్రమానికీ నన్ను పిలవలేదు. బీఆర్ఎస్ పాలన మొత్తం అవినీతిమయం. సునీల్‌రావు చేరికతో రాబోయే బల్దియా ఎన్నికల్లో కరీంనగర్‌లో బీజేపీ విజయబావుటా ఎగరేస్తుంది'అని సంజయ్ అన్నారు. అనంతరం సునీల్‌రావు మాట్లాడుతూ.. మాజీ మంత్రి గంగుల కమలాకర్‌పై పలు ఆరోపణలు చేశారు.

## రాజ్యాంగబద్ధంగా

# విధులు నిర్వర్తిస్తాం

కావడం గమనార్హం. న్యాయాధికారుల కోటాలో వీరిని ఎంపిక చేశారు. సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు ఈ నెల 22న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. కాగా, జస్టిస్ తిరుమలాదేవి 2026, జూన్ 1 వరకు అదనపు న్యాయమూర్తిగా కొనసాగనుండగా, మిగతా ముగ్గురు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రెండేళ్లు అదనపు న్యాయమూర్తులుగా విధులు నిర్వహించనున్నారు.



# పోచారంలో కూల్చివేతలపై స్పందించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్: పోచారంలో కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ స్పందించారు. భద్రత పేరిట 200 ఎకరాల చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టారని.. అన్ని విషయాల్లో నిబంధనలు ఉల్లంఘించారని రంగనాథ్ తెలిపారు. పదుల ఎకరాల్లో ప్రభుత్వ భూమిని లాక్కొని.. ఎస్ఎంఆర్ సంస్థ కాంపౌండ్ వాల్ కట్టింది. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ కొనసాగుతోందన్నారు. కాగా, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా పోచారం మున్సిపాలిటీలో కూడా హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పలు కాలనీలకు, నివాస ప్రాంతాలకు వెళ్లేందుకు అవకాశం లేకుండా నిర్మించిన దివ్యనగర్ లే అవుట్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడను అధికారులు తొలగిస్తున్నారు. పోచారం మున్సిపాలిటీలో ఉన్న దివ్య లే అవుట్ మొత్తం విస్తీర్ణం 200 ఎకరాల వరకూ ఉంటుంది. ఇందులో మొత్తం 2218 ప్లాట్లు వేశారు. ఈ ప్లాట్లలో 30 శాతం నల్ల మల్లారెడ్డివేనంటూ ఆరోపణలు ఉన్నాయి. ఇక, దివ్యనగర్ లే అవుట్ చుట్టూ ఉన్న ప్రహరీ కూల్చివేతతో మార్గం సుగమం అయిన కాలనీలు.. ఏకశిలా లే ఔట్, వెంకటాద్రి టౌన్‌షిప్, సుప్రభాత్ వెంచర్ -1 , మహేశ్వరి కాలనీ, కచ్చవాణి సింగారం, ఏకశిలా - పీర్జాదిగూడ రోడ్డు, బాలాజీనగర్, సుప్రభాత్ వెంచర్ -4 , వీజీహెచ్ కాలనీ, ప్రతాప్ సింగారం రోడ్డు, సుప్రభాత్ వెంచర్ -2, 3, సాయిప్రియ, మేడిపల్లి, పర్వతపురం, చెన్నారెడ్డి కాలనీ, హిల్స్ వ్యూ కాలనీ, ముత్తెల్లిగూడగా ఉన్నాయి.

# పూజారి కాంకేర్ ఎన్‌కౌంటర్‌లో మృతులు 18 కాదు 12 మంది

## వారిలో 8 మంది నక్సలైట్లు, నలుగురు గ్రామస్థులు క్షేమంగానే దామోదర్: మావోయిస్టు పార్టీ లేఖ

చర్ల, ములుగు, జనవరి 25 : తెలంగాణ సరిహద్దులోని ఛత్తీసగఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఊసూరు బ్లాక్‌లోని పూజారి కాంకేర్, మల్లంపేట అడవుల్లో ఈ నెల 16, 17 తేదీల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. ఆ ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు, అందులో తెలంగాణ మావోయిస్టు పార్టీ రాష్ట్ర కారదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నట్లు మావోయిస్టు పార్టీ సౌత్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగ పేరుతో గతంలో విడుదలైన లేఖ నకిలీదని తెలిపింది. ఆ లేఖను పోలీసులే సృష్టించారని ఆరోపించింది. దామోదర్ సురక్షితంగా ఉన్నట్టు పేర్కొంది. పూజారి కాంకేర్ అడవుల్లో పోలీసులు జరిపిన దాడిలో 12మంది చనిపోయారని, వారిలో 8 మంది మావోయిస్టులు, నలుగురు గ్రామస్థులు ఉన్నారని మావోయిస్టు పార్టీ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ప్రతిని?ధి సోమ తేర్ అలియాస్ సమత పేరుతో శనివారం లేఖ విడుదలైంది. పోలీసులు వందలమంది గ్రామస్థులను పట్టుకుని తీసుకుని వెళ్లారని, వారి ఆచూకీ ఇప్పటికీ తెలియదని ఆ లేఖలో మావోయిస్టు పార్టీ పేర్కొంది. ఈ లేఖ విడుదలతో దామోదర్ ఎలా ఉన్నాడనే ఉత్కంఠకు తెర పడినట్లయింది.





## ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ లో కేంద్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల

జన సముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 25

చింతలపూడి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి శ్రీ ముక్కంటి, సహాయ ఓటరు నమోదు అధికారి మరియు చింతలపూడి తహసిల్దార్ ప్రమద్వార ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓటు నమోదు మరియు ఓటు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థినీ విద్యార్థులకు మరియు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఓటు హక్కు కలిగిన ఓటరులను పూల మాలలుతో సత్కరించారు. ఓటును ఒక హక్కుగా ప్రతి ఓటరు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరంవిద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఓటు పై అవగాహన కల్పిస్తూ విద్యార్థినీవిద్యార్థులు నృత్యాన్ని ప్రదర్శించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ 2 ఎస్. కిరణ్ బాబు, డిటి షకీలున్నీస, రెవిన్యూ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



జన సముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 25 చింతలపూడి పాత బస్టాండ్ నందు నూతనంగా పి వి ఆ ర్ మొబైల్ పోనుగొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ ఇవ్వబడును షాప్ ను ప్రారంభించిన చింతలపూడి శాసనసభ్యులు శ్రీ. సొంగ రోషన్ కుమార్




## చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి క్యాడేట్ల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం

జనసముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 25

స్థానిక చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు జాతీయ ఓటర్ల దినోత్సవం కళాశాల ఎన్సిసి క్యాడెట్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం మరియు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొ నడానికి యువ పౌరులను ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు అన్నారు మరియు దేశ భవిష్యత్తును అందించడంలో ఓటు యొక్క ప్రాముఖ్యతను నొప్పి చెప్పారు. "మీ ఓటు మీ గొంతు" అనే నినాదంతో అవగాహన కలిగిన వాటర్ గా ఉండడం మరియు శక్తివంతమైన ప్రజాస్వామ్యానికి మీ సహకారం అందించడం చాలా అవసరం అని అన్నారు. ప్రతి ఎన్నికల్లో విద్యార్థులు మరియు అధ్యాపకులు తమ ఓటును బాధ్యతాయుతంగా వేస్తామని ప్రతిజ్ఞ చేసే కార్యక్రమం తో సహా ఎన్సిసి విద్యార్థులకు వ్రక్తుత్వ పోటీలను నిర్వహించారు. చరిత్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ సంతోష్ వాటర్ దినోత్సవం యొక్క చరిత్రను క్లుప్తంగా వివరించారు. ఈ పోటీలలో గెలుపొందిన ఎన్సిసి విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారిని లెఫ్టినెంట్ జి జీవన్ మౌనిక మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన విద్యార్థులందరినీ ఓటర్లుగా నమోదు కావాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో మరియు వాటర్ హక్కులు మరియు బాధ్యతలు పై అవగాహన కల్పించడంలో ఎన్సిసి విద్యార్థుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమం దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు యువతను దోహదపడేలా స్పూర్తినిస్తుందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ శాఖల అధ్యాపక సిబ్బంది, 45 మంది ఎన్సిసి క్యాడేట్లు, కళాశాల అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఓటర్ల దినోత్సవం పై అవగాహన ర్యాలీని చేపట్టారు.



జన సముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి25

చింతలపూడి నియోజకవర్గ పొనుకుమాడుగ్రామంలో మన తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డా శివప్రసాద్ గతంలో ఎర్ని ఆపరేషన్ చేయడం జరిగింది అది ఫెయిల్ అవడం వల్ల మళ్లీ తిరిగి విజయవాడలో ఆపరేషన్ చేయించుకుని రావడం జరిగింది ఆయన్ని ఈరోజు ఏలూరు జిల్లా సాధికార కమిటీ అధ్యక్షుడు కొప్పెర్ల నాగరాజు .పొనుకుమాడు జనసేన పార్టీ అధ్యక్షులు మేనేని వెంకటప్పయ్య తెలుగుదేశం యువ నాయకులు తోట ఉదయగారు జనసేన గోపి ఈరోజు ప్రసాద్ పలకరించి రావడం జరిగింది

## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర గ్యారెంటీ చట్టం కోసం 26వ తేదీ నరసరావుపేటలో జరుగు కర్షక కార్మిక ప్రజాసంఘాల ర్యాలీను జయప్రదం చేయండి : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము

జనసముద్రంన్యూస్, జనవరి 25.

తేదీ.25.1.2025 శనివారం నరసరావుపేటలోని సిపిఎం కార్యాలయంలో అఖిలపక్ష కర్షక కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతుల వ్యతిరేక కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటాన్ని నిర్వహిస్తున్నామని ముఖ్యంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర గ్యారెంటీ చట్టం చేయాలని డాక్టర్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని 2014వ సంవత్సరంలో నరేంద్ర మోడీ రైతులకు, కార్మికులకు, యువకులకు ఇచ్చిన హామీలను పదేళ్లు దాటినా ఇప్పటికీ నెరవేర్చలేదని వీటన్నిటి పైనా ఈ నెల 26వ తేదీ రిపబ్లిక్ డే రోజున అఖిలపక్ష రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నరసరావుపేట మార్కెట్ యార్డ్ వద్ద నుండి గాంధీ పార్కు వరకు నిర్వహించే వాహన ర్యాలీలను జయప్రదం చేయవలసిందిగా పల్నాడు జిల్లా రైతులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాల్ రావు అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు,



సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయ నాయక్, మరో ప్రజా సంఘం రైతు నాయకులు రెడ్ బాష, పెద్దలు సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, ఏఐవైఎఫ్ నరసరావుపేట నియోజకవర్గం కార్యదర్శి వైదన వెంకట్, కార్మిక నాయకులు ఉప్పలపాటి రంగయ్య, షేక్ చిన్న సైదా తదితరులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. అభినందనలతో ఉలవలపూడి రాము ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి. 9490017947.

# రాయచోటి అభివృద్ధిలో గడికోట శ్రీకాంత్ రెడ్డి మార్క్

**రాయచోటి దిశ,దశను మార్చిన శ్రీకాంత్ రెడ్డి**

**జిల్లా కేంద్రం సాధన.. నేడు రాయచోటిలో మూడవ సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయంటే నాడు శ్రీకాంత్ రెడ్డి కృషితోనే కదా అని చర్చించుకుంటున్న ప్రజలు:**

**మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష**

రాయచోటి జనవరి,25 జనసముద్రం :జిల్లా సాధన, జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగాలని, అభివృద్ధి చెందిన పట్టణాలు, నగరాల మాదిరిగా రాయచోటి కూడా అభివృద్ధి చెందాలని అప్పటి ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి నాడు కన్న కలలు నేడు సాకారం అవుతున్నాయని మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష అన్నారు. శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషి, పట్టుదలతో, అప్పటి సీఎం జగన్ సహకారం,ఎంపి మిథున్ రెడ్డి తోడ్పాటుతో తహసీల్దార్ కార్యాలయ స్థాయి ఉన్న రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఏప్రిల్ 4,2022 నాడు రూపు దిద్దుకుందన్నారు. నేడు జిల్లా కేంద్రమైన రాయచోటి మూడవ ఏడాది జిల్లా స్థాయి 76 వ గణతంత్ర దినోత్సవ సంబరాలకు వేదిక కావడం నియోజక వర్గ ప్రజలు గర్వపడుచున్నారన్నారు. జిల్లా కేంద్రంలో గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితోనే జరిగాయని , నేడు రాయచోటిలో మూడవ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుచున్నాయంటే నాడు శ్రీకాంత్ రెడ్డి కృషితోనే కదా అని ప్రజలు చర్చించుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. 2019-2024 మధ్య కాలంలో శ్రీకాంత్ రెడ్డి అభివృద్ధి మార్క్. శ్రీకాంత్ రెడ్డి కృషితో రాయచోటిలో జిల్లా కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయంతో పాటు 95 కు పైగా జిల్లా ప్రధాన కార్యాలయాలు ఏర్పాటయ్యాయన్నారు. జిల్లా కేంద్రం ఏర్పడిన తరువాత కేవలం నాలుగు మాసాలలోనే పోలీసు పరేడ్ గ్రౌండ్ ను అందంగా తీర్చిదిద్దడంలో శ్రీకాంత్ రెడ్డి కృషి ఫలించిందన్నారు. శ్రీకాంత్ రెడ్డి కృషి, మున్సిపల్ పాలక వర్గం సహకారంతో రాయచోటి పట్టణంలో రూ.2.50 కోట్లతో ఆర్టిసి బస్టాండ్ విస్తరణ, రూ.23 కోట్లతో వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి పనులు, రూ.1.33 కోట్ల నిధులతో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ భవన నిర్మాణాలు, రూ 2.30 కోట్ల నిధులతో టిటిడి కల్యాణ మండపం, రూ.1కోటి నిధులతో వైఎస్ఆర్ రైతు బజార్, రూ 1.08 కోట్ల నిధులతో రాయచోటి ఎంపిడిఓ కార్యాలయ భవనాలు, స్టేట్ గెస్ట్ హౌస్, రూ 98 లక్షలుతో డి.ఎస్పీ కార్యాలయం, రూ.2.40 కోట్లతో మున్సిపల్ సభాభావనం, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాలు, పట్టణంలో రహదారుల విస్తరణ, డైట్ హాస్టల్ ప్రాంగణంలో రూ 73 లక్షల నిదులుతో మున్సిపల్ పార్క్ నిర్మాణపు పనులు తదితర అభివృద్ధి పనులు, అదనపు త్రాగునీటి పథకాలు ఏర్పాటు, మున్సిపాలిటీని గ్రేడ్ 1 నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయించడం జరిగిందన్నారు. రూ 16 కోట్లతో పట్టణంలోని ఠాణా నుంచి చెన్నముక్కపల్లె వరకు



రహదారి విస్తరణ సుందరీకరణ ,రూ 4.15 కోట్లతో ఎస్ ఎన్ కాలనీ నుంచి గుణ్ణికుంట్ల రింగ్ రోడ్డు వరకు రహదారి సుందరీకరణ పనులను,కోట్లాది రూపాయల వ్యయంతో పట్టణంలో రహదారుల నిర్మాణాలకు శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషి ఆమోఘమన్నారు. కలెక్టరేట్ కు ఎదురుగా 102 అడుగుల జాతీయ జెండా, పట్టణంలోని నాలుగు వరుసల జాతీయ రహదారిలో మహాత్మాగాంధీ, డా బి ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, అబ్దుల్ కలాం జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు, నాలుగు వరుసల జాతీయ రహదారిపై ఎల్ఈడి స్ట్రీట్ లైట్ల ఏర్పాటుతో పట్టణానికి నూతన శోభను తేవడంలో శ్రీకాంత్ రెడ్డి కృషి ఎనలేనిదని చెప్పవచ్చునన్నారు. క్రికెట్ స్టేడియం, నగరవనం ల పనులు దాదాపు పూర్తయ్యాయన్నారు. శిల్పారామం పనులను శ్రీకాంత్ రెడ్డి మంజూరు చేయించి ప్రారంబింప చేశారన్నారు. పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా 20 వేలకు పైగా పక్కా గృహాలు మంజూరు, 95 జగనన్న కాలనీలను మంజూరు చేయించడం, పట్టణ ప్రజల కోసం నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీలో 6 వేలకు పైగా పక్కా గృహాల మంజూరుతో పాటు కోట్లాది రూపాయలతో మౌలిక వసతుల కల్పనలో శ్రీకాంత్ రెడ్డి కృషిని ప్రజలు మరువలేకున్నారన్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో శరవేగంగా రాయచోటి పట్టణ అభివృద్ధి...వంద ఏళ్లకు కూడా రాయచోటి జిల్లా కేంద్రం అవుతుందో లేదోనన్న పరిస్థితులుండే నేపథ్యంలో అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో జిల్లా ఏర్పాటు అయిందన్నారు. జిల్లా కేంద్రమైన రాయచోటి అభివృద్ధిలో ఎటువంటి రాగద్వేషాలకు లోను కాకుండా అభివృద్దే ధ్యేయంగా పనిచేసిన ఘనతను శ్రీకాంత్ రెడ్డి దక్కించుకున్నారన్నారు. భూ అక్రమణలు, అవినీతి, రౌడీ యిజానికి తావులేకుండా ప్రశాంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసారన్నారు. అభివృద్ధి అనేది నేటి కోసం కాకుండా రేపటి తరాలకు కూడా మంచి ఫలాలను అందివ్వాలన్న ధ్యేయంగా శ్రీకాంత్ రెడ్డి పని చేశారన్నారు. జిల్లా కేంద్రం అయినప్పుడు నుంచి రాయచోటి పట్టణం నలువైపులా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, మార్కెటింగ్, హొటళ్లు, వివిధ వ్యాపారాలు, రవాణా పెరగడం, పలు షాపింగ్ మాల్స్ ఏర్పాటు తో యువతకు ఉపాధి అవకాశాలు కలుగుచున్నాయంటే ఇందుకు శ్రీకాంత్ రెడ్డే కృషి ఎంతో ఉందని ప్రజలు గుర్తుకు చేసుకుంటున్నారన్నారు.




## నూతన బాధ్యతలు స్వీకరించిన తాహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నేతలు.

జన సముద్రం న్యూస్ కారంపూడి జనవరి 25.కారంపూడి మండల తాహసిల్దార్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఆర్. వెంకటేశ్వర్లు నాయక్ ను టిడిపి నేతలు శనివారం తాహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మా నించి.. పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఉన్నం లక్ష్మీనారాయణ, నాగుల నాయక్ , నాగవరపు రాముడు, పలిశెట్టి రాఘవ , బ్రహ్మం, టిహెచ్. జానీ , తదితర నేతలు పాల్గొన్నారు.





## శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో దాతల సహాయంతో 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం





జనసముద్రం న్యూస్ కారంపూడి. జనవరి 25.పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం దాతల సహకారంతో 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కి ఈ వారం దాతలుగా షాదా గారు చిన్న సైదా సాహెబ్ ధర్మపత్ని రజియా, ఉప్పు శివ ధర్మపత్ని శివకుమారి, గుండా సుబ్బారావు ( ఫైనాన్స్) ధర్మపత్ని రమాదేవి, తిక్కిశెట్టి శ్రీనివాసరావు ధర్మపత్ని పావని కుమార్తె రాధేశ్రీ వి,యాగంటి వెంకట వీరనాగాచారి ధర్మపత్ని అనురాధ, కొత్త సాంబశివరావు కుమారుడు అశోక్ ధర్మపత్ని నాగమణి సహకారంతో 300 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది ఈ నారాయణ సేవ కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, భవిరిశెట్టి గురవయ్య, సేవాదళ్ మహిళ కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి, ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, పల్లా పద్మ, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, కందుకూరి దేవి, కరాలపాటి లీలావతి, యక్కల రమాదేవి, సూరే ధనలక్ష్మి, ఊటుకూరి వెంకాయమ్మ, గుండా మహేశ్వరి, తదితరులు ఈ నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు




## గణతంత్ర భారతావనికి సమున్నత కీర్తి పెంపొందాలి

**రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందాలి**

**గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**

రామాపురం జనవరి,24 జనసముద్రం: గణతంత్ర భారతావనికి సమున్నత కీర్తి పెంపొందాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఎందరో త్యాగధనుల కృషిఫలితమే మనకు స్వాతంత్ర్యం, స్వాతంత్ర్య భారతం గణతంత్ర దేశంగా ఆవిర్భ వించిందన్నారు. భిన్న మతాలు, భాషలు, సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయంగా మారిన భారత దేశ ప్రతిష్ఠతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందాలన్నారు. స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను , లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ మరింత బాధ్యతగా పనిచేయాలన్నారు. భారత దేశాన్ని అగ్రగామి రాజ్యంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. పూజ్య బాపూజీ కలలు గన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు గత జగన్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. జగన్ ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మాచర్ల రూరల్ ఎస్ఐ గా పోపూరి



జనసముద్రంన్యూస్, జనవరి 25,మాచర్ల.

మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా పోపూరి రవిబాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పని చేసి బదిలీపై మాచర్ల కు వచ్చారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. రూరల్ ఎస్ఐ రవిబాబు మాట్లాడుతూ మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు చేపడతానని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.



## ఘనంగా జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

జనసముద్రంన్యూస్, జనవరి 25, మాచర్ల.

పల్నాడు జిల్లా మాచర్ల లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఎమ్మార్వో బి.కిరణ్ కుమార్, కమీషనర్ డి.వేణుబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బస్టాండ్ సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యం, వ్యవస్థలకు మూల స్తంభం అన్నారు. ఓటు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం పలువురు సీనియర్ ఓటర్ల లను ఘనంగా సత్కరించారు.

# 15 వ జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా లక్కిరెడ్డిపల్లి లో భారీ ర్యాలీ





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 25 లక్కిరెడ్డిపల్లి మండలంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండల అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు భారీ ర్యాలీ నిర్వహించారు . స్థానిక మూడు రోడ్ల కూడలి నుండి ఎస్ వి కళాశాల విద్యార్థులతో మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహిస్తూ, ఓటర్లను చైతన్య పరుస్తూ 18 సంవత్సరాలుని నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకొని భారతీయ పౌరులుగా ఓటు హక్కును పొంది భారత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరి భారతీయులు జన్మ హక్కు అని కావున ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మండల తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. అనంతరం మండల 9స్థాయి అధికారులు ఓటర్లకి ప్రశంస పత్రాలు అందజేసి ఓటు హక్కు వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ అందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహాసిల్దార్ శ్రీనివాసులు గారితో పాటు, ఎంపిడిఓ రెడ్డెన్న , %ూ. ×% రవీంద్రబాబు, ఏఎస్ఐ మస్తానయ్య , డిప్యూటీ తహసిల్దార్ హరి ప్రసాద్ తో పాటు అన్ని మండల శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు,%ంజబ% కాలేజీ ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి,తో పాటు విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.




## పామిడిలో జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ కార్యక్రమం

జనసముద్రం న్యూస్ జనవరి 25 ( పామిడి )

పామిడి పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞా పత్రాన్ని తహశీల్దార్ శ్రీధర్ మూర్తి చదివి అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు కీలకమని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును అర్హులైన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పొందాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పోలీస్ అధికారులు, గ్రామ సచివాలయం అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ ఏమ్మెల్యే వై.వెంకటరామి రెడ్డి ని కలిసిన పామిడి వైయస్సార్ సీపీ శ్రేణులు

జనసముద్రం న్యూస్ జనవరి 25 ( పామిడి )

గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఏమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి ని హైదరాబాద్ లో వారి స్వగృహం నందు గుంతకల్లు నియోజకవర్గం వైయస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు దేవరపల్లి నక్కా నారప్ప మరియు పామిడి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ మీసాల రామచంద్ర, ఎమర్పియస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబిలేసు, వంకరాజుకాల్వ సర్పంచ్ బోయ నరసింహ, బోయ గొర్ల సుంకన్న, మాజీ డీలర్ బోయ రమణ, సోషల్ మీడియా కో"కన్వీనర్ పుల్లా సురేంద్ర, జాఫర్ తదితరులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో దాతల సహాయంతో 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం





జనసముద్రంన్యూస్, జనవరి 25. పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం దాతల సహకారంతో 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కి ఈ వారం దాతలుగా షొదా గారి చిన్న సైదా సాహెబ్ ధర్మపత్ని రజియా, ఉప్పు శివ ధర్మపత్ని శివకుమారి, గుండా సుబ్బారావు ( ఫైనాన్స్) ధర్మపత్ని రమాదేవి, తిక్కిశెట్టి శ్రీనివాసరావు ధర్మపత్ని పావని కుమార్తె రాధేశ్రీ వి,యాగంటి వెంకట వీరనాగాచారి ధర్మపత్ని అనురాధ, కొత్త సాంబశివరావు కుమారుడు అశోక్ ధర్మపత్ని నాగమణి సహకారంతో 300 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, భవిరిశెట్టి గురవయ్య, సేవాదళ్ మహిళ కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి, ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, పల్లా పద్మ, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, కందుకూరి దేవి, కరాలపాటి లీలావతి, యక్కల రమాదేవి, సూరే ధనలక్ష్మి, ఊటుకూరి వెంకాయమ్మ, గుండా మహేశ్వరి, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోండి

జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,జనవరి,26 ఓటు హక్కు గురించి ప్రచారం చేయడానికి మరియు అవగాహన కల్పించడానికి, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం రాజనీతి శాస్త్ర విభాగంతో కలిసి ఈరోజు ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించింది. యువత ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు. విద్యార్థులను ఉద్దేశించి పొలిటికల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం స్థాపనకు గుర్తుగా దేశవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ఈ దినోత్సవం యొక్క లక్ష్యాలు ప్రజాస్వామ్యంలో ఓటు విలువపై అవగాహన పెంపొందించడానికి మరియు ఎన్నికల ప్రక్రియలో చురుకైన నిమగ్నతను ప్రోత్సహించడానికి, ప్రత్యేకించి కొత్త ఓటర్లకు ఓటరు నమోదును పెంచండి అన్నారు. ప్రతి వ్యక్తి ఓటు దేశ భవిష్యత్తుపై ఎలా గణనీయమైన ప్రభావాన్ని చూపగలదో, బాధ్యతాయుతంగా, నైతికంగా మరియు జ్ఞానంతో ఓటు వేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఓటు వేసేటప్పుడు ఈవీఎం మెషీన్‌ను ఎలా ఉపయోగించాలో మోడల్ ఈవీఎం బాక్సు సహాయంతో ఆయన ప్రదర్శించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 యొక్క థీమ్ “ఓటింగ్ లాగా ఏమీ లేదు, నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను” అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి యువతకు తెలియజేశారు. ఈ థీమ్ ఓటు అనేది ప్రాథమిక హక్కు మరియు బాధ్యత అనే ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందని ఆమె అన్నారు. దీని ప్రకారం, ప్రజాస్వామ్యం మరియు



న్యాయం మరియు సమానత్వం యొక్క స్వేచ్ఛను నిలబెట్టడానికి అర్హులైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి అర్హులైన విద్యార్థులు మరియు యువకులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని మరియు వారి విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె ప్రోత్సహించారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఒక పెద్ద ఆయుధమని కొందరు విద్యార్థులు తమ అభిప్రాయాలను కూడా వ్యక్తం చేశారు.

# ఆడపిల్లలకు సాధికారత ఉజ్వల భవిష్యత్తు కల్పించండి

జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,జనవరి25, ప్రతి సంవత్సరం, భారత మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంతో జరుపుకుంటారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంతో కలిసి మహిళలు, బాలికలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అతిథి వక్త డా.పి.కె.జయలక్ష్మి, హెచ్ఓడి- ద్వితీయ భాషల విభాగం విద్యార్థులకు ఇంట్లో మరియు సమాజంలో వారి హక్కులు మరియు విధుల గురించి అవగాహన కల్పించారు. జీవితంలోని ప్రతి రంగంలో తమ వ్యతిరేక లింగంతో సమానంగా మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉండాలని ఆమె వారిని ప్రోత్సహించింది. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి మాట్లాడుతూ బాలికల హక్కులు, లింగ సమానత్వం, విద్య మరియు యువతుల సాధికారతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో జాతీయ బాలబాలికల దినోత్సవానికి పెద్దపీట వేసిందన్నారు. ఈ సంవత్సరం థీమ్ “ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలకు సాధికారత”. ఈ రోజు దేశవ్యాప్తంగా బాలికల హక్కులు, గౌరవం మరియు విలువలు సమర్థించబడతాయని హామీ ఇస్తుంది. ఈ సందర్భంగా బాలికల శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు డాడ్జ్‌బాల్, ఆర్మ్ రెజ్లింగ్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు




అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ శుభాకాంక్షలు తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ బాబు, ఫ్యాకల్టీ డాక్టర్ రమణిలత, డాక్టర్ రూపా సెల్వరాజ్, నాన్ టీచింగ్ స్టాఫ్ రాజేష్, ఆనంద్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకుందాం!!.. గంధం మల్లయ్య



జనసముద్రంన్యూస్, జనవరి 25, వెల్దుర్తి.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షుడు గంధం మల్లయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం మన వంతు పాత్ర పోషిద్దాం, ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థకు ఊపిరి, 18సం.లు నిండిన ప్రతి ఒక్కరూ నేడే మీ ఓటును నమోదు చేసుకోండి, ఓటు హక్కును వినియోగించుకుందాం అని అన్నారు.



## డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ డీపీవు , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు

జనసముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 25 చింతలపూడి ప్రొహిబిషన్ %ు% ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల లింగపాలెం మండలం లోని లింగపాలెం మరియు వేములపల్లి గ్రామాలలో పాత నాటు సారాయి కేసులో నిందితులు అయిన కూతాడ నాగమణి, నట్ట రాములమ్మ , అను ఇరువురి మహిళ లను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ లింగపాలెం వారి ఎదుట 129 బస్ చట్టం ప్రకారం హాజరు పరచి బైండ్ ఓవర్ నమోదు చేయడమైనది!అలాగే చింతలపూడి స్టేషన్ పరిధి లోని చింతలపూడి మండలం లోని రేచర్ల గ్రామం లో గ్రామ సచివాలయం ప్రాంగణం లో సచివాలయం సిబ్బంది మరియు ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి అధికారులు,సిబ్బంది , రేచర్ల గ్రామం ప్రజలతో కలిసి నాటు సారా, గంజాయి ,డ్రగ్స్ ,బెల్ట్ షాప్స్ , తెలంగాణ మద్యం నిర్మూలిస్తామని అట్టి సమాచారమును పోలీసు/ఎక్సైజ్ పోలీసు వారికి అందిస్తామని గ్రామ ప్రజలతో ప్రమాణము/ప్రతిజ్ఞ ను చేయడమైనది!ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!



జన సముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 25

చింతలపూడి మండలం రేచర్ల గ్రామం లో సాగిరాజు లక్ష్మి నారాయణ రాజు, పద్మనాభ రాజు అమ్మ సాగిరాజు సూర్య కాంతమ్మ పెద్దఖర్మ కార్యానికి హాజరైనా ప్రగడవరం మరియు చింతలపూడి కూటమి నాయకులు, .




## జాతీయ ఓటర్ల దినోత్సవం

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

ఓటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఎమ్మార్వో రమాదేవి 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండల తాసిల్దార్ బి రమాదేవి. మండల విద్యాశాఖ అధికారి ఎం. సాంబశివరావు మండలంలోని పలువురు అధికారులు సమక్షంలో విద్యార్థులతో కలిసి ఓటు పై అవగాహన కల్పిస్తూ స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి మండల అభివృద్ధి కార్యాలయం మీదుగా మూడు రోడ్ల సెంటర్ వరకు మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని దొనకొండ మండల అధికారుల సమక్షంలో ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఈ కార్యక్రమానికి కేంద్ర ఎన్నికల సంఘం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. తప్పులు లేని ఓటర్ జాబితా తయారు చేసే ఉద్దేశమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన బాల బాలికలు కు ప్రతి ఒక్కరు ఓటు ప్రాముఖ్యత తెలియజేసేందుకు భావితరాల పౌరులైన విద్యార్థులకు జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ అంశంపై పలు పోటీలు నిర్వహించి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సాంబశివరావు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు. కేజీబీవీ పిఈటి మరియు సిబ్బంది. జిల్లా పరిషత్ హై స్కూల్ మండల లైసెన్స్ సర్వే చెన్నంశెట్టి వెంకట్రావు. రెవెన్యూ శాఖ సిబ్బంది. కేజీబీవీ మరియు కాలేజ్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు





## గుండ్లపాడు లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంవర్ధక పశు ఆరోగ్య వైద్య శిబిరం

జనసముద్రంన్యూస్, జనవరి 25, వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంవర్ధక పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని పశువులను పరీక్షించి వాటికి సంబంధించిన మందులను అందించటం జరిగింది. పశవైద్యాధికారి పశువులను ఎలా సంరక్షించుకోవాలో గ్రామస్తులకు తెలియజేయటం జరిగింది. గ్రామ టీడీపీ నాయకులు తోట వీరాంజనేయులు దగ్గరుండి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వైసిపి కార్యకర్తను పరామర్శించిన పిన్నెల్లి

జన సముద్రం న్యూస్ దుర్గి. జనవరి 25.

దుర్గి మండల పరిధిలోని కంచరగుంట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ కార్యకర్త వీర గోవిందరావును శనివారం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పరామర్శించారు. రెంటచింతల మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, దుర్గి మండల పార్టీ నాయకులతో కలిసి గోవిందరావు పరామర్శించారు. అధైర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి భరోసా ఇచ్చారు.



## అలుగునూరులో ప్రత్యక్షమైన అఘోరి..

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 25) ఇటీవల వార్తల్లోకి ఎక్కిన అఘోరీ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో ప్రత్యక్షమైంది.. ఈ సందర్భంగా ఆమె అలుగునూరులో ఓ పెట్రోల్ పంప్ లో కారును ఆపగా యువకులు ఆమెతో సెల్ఫీ దిగేందుకు ఉత్సాహం చూపారు.. విషయం తెలుసుకున్న విలేకరులు ఆమెతో మాట్లాడారు, సందర్భంగా మీడియాతో మాట్లాడారు.. తను మహా కుంభమేళా నుండి వస్తున్నానని ఫిబ్రవరి 3న వేములవాడలో ఉన్న మసీదును కూల్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. సనాతన ధర్మాన్ని కాపాడే ప్రయత్నంలో తన ప్రాణాలు పోయినా లెక్క చేయనని చెబుతుంది. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు హిందూ ధర్మాన్ని కాపాడడంలో ముందుంటానని, ఆడపిల్లల విషయంలో అన్యాయం జరిగిన తాను ముందుంట్నానని తెలిపారు.



## జనసముద్రం న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మైనార్టీ నాయకులు.

దామరచర్ల మండలం.జనవరి 25.(జనసముద్రం న్యూస్):

ఇరు తెలుగు రాష్ట్రాలలో వాస్తవాలను నిర్భయంగా చెబుతూ అంకిత భావంతో పనిచేస్తూ పత్రికా రంగంలో సంచలనం సృష్టిస్తున్న జనసముద్రం న్యూస్ మరింత అభివృద్ధి చెందుతూ ముందుకు వెళ్లాలని మండల మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాదర్ అన్నారు,మండల కేంద్రంలో జనసముద్రం న్యూస్ మండల రిపోర్టర్ షేక్ జానీమియా ఆధ్వర్యంలో మండల మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాదర్ జనసముద్రం న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు,అనంతరం వారు మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరచడంలో పత్రికల పాత్ర కీలకమైందని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పత్రికా రంగం పనిచేస్తుందని ప్రతి అక్షరం ప్రజల కోసం అంటూ పనిచేస్తున్న జనసముద్రం న్యూస్ పత్రిక దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ సద్దాం,షేక్ జాకీర్,షేక్ జానీ,షేక్ నాగుల్,షేక్ శాబీర్,హుస్సేన్,రాకేష్,వేణు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం.

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

దొనకొండలో దర్శి న్యాయస్థానం వారి ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమం మహిళా న్యాయవిజ్ఞాన సదస్సు, జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, న్యాయస్థాన ప్రతినిధులు తెలిపారు, ఈ సందర్భంగా అడ్వకేట్ మనోహరమ్మ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో దొనకొండ ప్రాంతం వెనుకబడి ఉందని ఇక్కడి మహిళలను చైతన్యవంతం చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్క మహిళ కేవలం వంటింటికే పరిమితం కాకుండా సమాజంలోని జరుగుతున్నటువంటి పరిస్థితుల అవగాహన చేసుకుంటూ, మహిళలకు ఉన్నటువంటి చట్టాల గురించి కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు, బ్రిటిష్ కాలం నాటి చట్టాలను కేంద్ర ప్రభుత్వం మాత్రం జరిగిందని ఐపీసీ సెక్షన్ ను, బిఎన్ఎస్ గాను, మార్చడం జరిగిందని , కూలి పనులకు వెళ్లేవాళ్లు వికలాంగులు , కుటుంబ కుటుంబ తగాదాల విషయాలలో మహిళ హింసకు గురైతే గ్రహించ చట్టాలు , ఒంటివి ఉన్నాయని వాటి గురించి తెలుసుకోవాలని తెలిపారు, భారతీయ న్యాయ సమీక్ష సెక్షన్ 63 మహిళ రేపు లాంటి ఘటనకు గురైనప్పుడు చేసిన వారికి యావజ్జీవ శిక్ష పడేవిధంగా మార్చడం జరిగింది, రాజ్యాంగంలో సెక్షన్ 63 నుంచి 70 వరకు మహిళలకు ఏ విధమైన సమస్యలు ఉన్నా వారికి హక్కులు కల్పించడం జరిగిందని ఇది ప్రతి ఒక్కటే మహిళలు అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు, అనంత మండల తహసిల్దార్, మ్యాజిస్ట్రేట్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్క మహిళ మొట్టమొదటిగా చదువుకోవాలని చదువుకున్నప్పుడే మనకు సమాజంలో ఒక పరిస్థితులు వాటిపై అవగాహన ఉంటుందని , ప్రతి ఒక్క మహిళ వారి పిల్లలకి చిన్నప్పటి నుంచే చట్టాలపై అవగాహనగా నేర్పాలని , చదువుకున్నప్పుడే మంచి ఉద్యోగాలు వస్తాయని, చదువుకోవడం వల్ల ఎమ్మెల్యేలుగా ఎం పీలుగా కలెక్టర్లుగా కాగలరని చదివే ప్రధానమని తెలియజేశారు, మహిళలకు ఇబ్బంది



కలిగి నప్పుడు హింసకు గురైనప్పుడు 100 కి కాల్ , దిశా లాంటి హక్కులను ఉపయోగించు కోవాలని , బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని బాల్య వివాహం చేసు కోవడం వల్ల చిన్న వయసులోనే పిల్లలు పుట్టి వారి ఆయుషు, సామర్థ్యం కృంగిపోతుందని బాల్యవివాహాలు కూడా జరగకుండా ఐసిడిఎస్ వారు కూడా గ్రామాల్లో పర్యవేక్షిస్తూ ఉండాలని, బంగారు బాల్యం లాంటి పథకాల ద్వారా మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉషా మురళీ, తహసిల్దార్ బి రమాదేవి ఏపీఎం వెంకటేశ్వర్లు, ఎంఈఓ ఎన్ సాంబశివరావు, అడ్వకేట్స్ పి మనోహరమ్మ, బల్లగిరి సీనయ్య, కోర్టు పి ఎల్ ఓ గుడిమెట్ల కోటయ్య, పద్మ, ఐసిడిసి సూపర్వైజర్, వెలుగు వివోఏ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# దొనకొండలో ఈరోజు 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ పురస్కారం




దొనకొండ జనవరి 25 జన సముద్రం: మండల కేంద్రంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండల తహశీల్దార్ బి రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి ఎం సాంబశివరావు, మండలంలోని పలువురు అధికారులు సమక్షంలో విద్యార్థులతో కలిసి అవకాహన కల్పిస్తూ స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి మండల అభివృద్ధి కార్యాలయం మూడు రోడ్ల సెంటర్ మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.దొనకొండ లో ఈరోజు 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని దొనకొండ మండల అధికారుల సమక్షంలో ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఈ కార్యక్రమానికి కేంద్ర ఎన్నికల సంఘం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు.తాసిల్దార్ కార్యాలయం నుండి మండల అభివృద్ధి కార్యాలయం మూడు సెంటర్ల



సర్కిల్ మానవహారంగా ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు అంతేకాకుండా తప్పులు లేని ఓటర్ జాబితా తయారు చేసే ఉద్దేశమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశమని తెలిపారు.18 సంవత్సరములు నిండిన బాల బాలికలు ప్రతి ఒక్కరు ఓటర్ యొక్క ప్రాముఖ్యత తెలియజేసేందుకు భావితరాల పౌరులైన విద్యార్థులకు జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారికి ఈ అంశంపై పలు పోటీలు నిర్వహించి ప్రశంస పత్రాలు అందించారు. అదే క్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ.ఓటు అనే ఆయుధం ఎంత విలువైనదో వివరిస్తూ మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం సాంబశివరావు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వివి, రామాంజనేయులు, కేజీబీవీ పిఈటి మరియు సిబ్బంది, జిల్లా పరిషత్ హైస్కూల్ పిడి మరియు సిబ్బంది, రెవెన్యూ శాఖ సిబ్బంది కేజీబీవీ మరియు కాలేజ్, హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారుజి

## పాత్రికేయుడుకుటుంబాన్ని మరియు పార్టీ నేత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి వర్యులువనిత

(జనసముద్రం న్యూస్ ఏలూరుజిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, జనవరి 25: ద్వారకాతిరుమల లో రెండు రోజులు క్రితం అనారోగ్యంతో మృతి చెందిన వైసిపి నాయకుడు చిలుకూరి సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని మాజీ మంత్రి తానేటి వనిత పార్టీ నేతలతో కలిసి వారి గృహం వద్దకు వెళ్లి వారి కుటుంబీకులను పరామర్శించారు పార్టీ నేతలతో కలిసి ఆమె ముందుగా సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాల వేసి గణనివాళులర్పించారు అనంతరం వారి కుటుంబీకులనుపరామర్శించి ధైర్యం తెలిపి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం పార్టీ నేతలతో కలిసి గత వారం రోజులు క్రితం మృతి చెందిన జనసముద్రం ప్రింట్ మీడియా జిల్లా స్టాపర్ తాడేపల్లి రమేష్ వారి తండ్రి వెంకటేశ్వరరావు , మృతి చెందడంతో వారికుటుంబీకులను వారి గృహం వద్దకు పార్టీ నేతలు కలిసి వెళ్లిపరామర్శించారు. వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి తెలిపిన తానేటి వనిత అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపిప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమాలలో. మండల నాయకులు యువనేత బొండాడవెంకన్న బాబు, జడ్పిటిసి చిగురుపల్లిశామ్యూల్, మండల అధ్యక్షులు ప్రతాప్ నేను వాసు, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అచ్చుత ఏసుబాబు, మహిళా అధ్యక్షురాలు నాగమణి, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, రుద్ర శివ, చిలుకూరు చంద్రశేఖర్, చిలుకూరి నాగసుబ్రహ్మణ్యం, కొల్లి



సుబ్బారావు, చిలుకూరి ధర్మారావు, చిలుకూరి వెంకన్న బాబు, చెన్నూరు రామకృష్ణ, దూలపల్లి ప్రసాద్, పోనమాల ఉమామహేశ్వరరావు, పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం 25 మెదక్ జిల్లా:



ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండల పరిధి అగ్రహారంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం%ా% గ్రామానికి చెందిన కంతి శంకర్(39) శుక్రవారం సాయంత్రం గవ్వలపల్లి శివారులోని చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య వరలక్ష్మి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ నారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## బెస్ట్ విలేకరి గా పురస్కారం అందుకున్న పేర్ల మహేష్

జనసముద్రం జనవరి 25: డిండి :–ఉమ్మడి నల్లగొండ జిల్లా మనం దినపత్రిక విలేకరుల సమావేశాన్ని నల్లగొండ పట్టణంలోని మనం న్యూస్ కార్యాలయంలో జిల్లా స్టాపర్ ఎండి సయ్యద్ ఆధ్వర్యంలో శనివారం సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో వార్తలలోనూ,యాడ్స్ సేకరించడంలోను ఉత్తమ ప్రతిభ కనబర్చిన సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ,డిండి మండల చెరుకుపల్లి గ్రామానికి చెందిన మనం పేపర్ విలేఖరి పేర్ల మహేష్ ను మనం న్యూస్ తెలంగాణ స్టేట్ బ్యూరో శ్రీనివాసులు అభినందనలతో పాటు చేతులమీదుగా పురస్కారం, బహుమతిని అందుకున్నాడు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ జిల్లా స్టాపర్ ఎండి సయ్యద్ నేత్రత్వంలో ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.తను వ్రాసిన వార్తలను మనం పేపర్ లో ప్రచురించడం వలన నాకు మంచి పేరు సంపాదిపెట్టినది అన్నారు.. నా ప్రతిభ గమనించి నాకు అవార్డు ఇచ్చిన మనం పేపర్ యాజమాన్యంకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనం న్యూస్ తెలంగాణ స్టేట్ బ్యూరో శ్రీనివాసులు సూర్యాపేట జిల్లా స్టాపర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు..



## బాదం పెల్లి గ్రామంలో భారీ అగ్ని ప్రమాదం 6 లక్షల ఆస్తి నష్టం

జనసముద్రం న్యూస్ జన్నారం 25 శనివారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని బాదం పెల్లి గ్రామంలో జాడి సురేష్ గారి పెంకుటిల్లు అగ్ని ప్రమాదానికి గురవుతోందని సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి వెళ్లి అగ్నిని ఆర్పేశారు ఈ ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడానికి జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఆర్ ఐ భానుచందర్ పంచాయతీ సెక్రెటరీ ఎస్ సంతో ఊటీ పుటునా ఘటన స్థలానికి చేరుకొని ఇల్లు కాలిపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు పూజ గదిలో ఉన్న దీపం ఒకసారిగా మంటలు చెల్లరేగడంతో మంటలు పెంకుటిల్లుకు అంటుకొని పూర్తిగా దగ్ధం అవ్వడమే కాకుండా ఇంటిలో ఉన్న ఎలక్ట్రిక్ వస్తువులు మరియు డబ్బులు బట్టలు బియ్యము అన్ని కాలిపోవడంతో కుటుంబం మొత్తం రోడ్డున పడ్డాదని సుమారుగా ఆరు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని జన్నారం తాసిల్దార్ వెల్లడించారు అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ వారికి అందే తక్షణ సహాయం వెంటనే అందిస్తామని అంతేకాకుండా వారికి అందే నష్టపరిహారం పై అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వారికి ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం అందేలా చూస్తామని వారు తెలిపారు

# ఏ షరతు లేకుండా బీజేపీలో చేరుతున్నా సామాన్య కార్యకర్తగానే పనిచేస్తా

**-కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు సంచలన వ్యాఖ్యలు..**



ఏ పని అప్పగించినా చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వహిస్తానని బండి సంజయ్ నిధులు తెస్తే... ఆ సొమ్మును దండుకున్న నీచుడు గంగుల అని టిఆర్ఎస్ కు రాజీనామా చేసిన కరీంనగర్ మేయర్ సునీల్ రావు అన్నారు. నా జోలికొస్తే గంగుల కమలాకర్ అవినీతి, అక్రమాల బండారం బయటపెడతా, కరీంనగర్ లో జరిగిన ప్రతి స్కాం వెనుక గంగుల కమలాకర్ ఉన్నారు. బండి సంజయ్ నాయకత్వంలోనే కరీంనగర్ లో అభివృద్ధి జరుగుతోంది కరీంనగర్ లో జరిగిన ప్రతి అభివృద్ధి పనుల వెనుక బండి సంజయ్ సహాయ సహకారాలున్నాయి. శ్రీలంక, బ్యాంకాక్ పోయి పత్తాలాడి తందనాలాడే బతుకు గంగులదినగరంలో గంగుల బినామీలతోనే అన్ని రకాల కాంట్రాక్టు పనులు చేయిస్తూ దోచుకుంటున్నరు. ఏ టెండర్ వచ్చినా... అందులో ఎంత కమీషన్ వస్తుందన్నదే గంగుల ఆలోచన! స్మార్ట్ సిటీ నిధులు బండి సంజయ్ తెచ్చారని వాస్తవాలు చెబితే గంగులకు ఎందుకు కోపం?నాకు మేయర్ పదవి రావడానికి ప్రధాన కారణం వినోద్ కుమార్నాకు మేయర్ పదవి రాకుండా అడ్డుకున్నది గంగుల కమలాకరేఅన్ని అవమానాలు దిగమింగుకుని బీఆర్ఎస్ లో 5 ఏళ్లుగా పనిచేసినకరీంనగర్ లో ప్రజల సమస్యలను ప్రస్తావించినప్పడల్లా... నిధులు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు బండి సంజయ్గంగులకు, బండి సంజయ్ కు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందిబండి సంజయ్ ఏనాడూ పైసలు అడగలేదు? ఏనాడు నాకు ఫలానా పని కావాలని కూడా అడగని క్లీన్ హిస్టరీ బండి సంజయ్ దిఅడుగడుగునా అవినీతి, ప్రతి పనిలో కమిషన్ తీసుకునే నీచ చరిత్ర గంగుల కమలాకర్ దిగంగులా...నీ అవినీతిని బయటపెడతా...ఏం పీక్కుంటావో పీక్కో.... కరీంనగర్ లో అభివృద్ధి ఆగకూడదనే ఉద్దేశంతోనే బీజేపీలో చేరుతున్నా. చాలా మంది కార్పొరేటర్లు బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు...గంగుల మందుతాగించి డిన్నర్ పార్టీలు పెట్టి బతిమాలాడుతున్నా... వాళ్లంతా త్వరలోనే బీజేపీలోకి రాబోతున్నరు అని మాట్లాడారు

# ప్రమాదాల నియంత్రణకు మన వంతు కృషి చేయాలి

**రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి.వేణు**





జనసముద్రం న్యూస్: జనవరి 25 (పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్) రోడ్డు పై ప్రయాణించే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో ఆర్.టి.ఓ టి.రంగా రావు తో కలిసి పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రమాణాలకు సంబంధించి సుప్రీంకోర్టు నుంచి కూడా మార్గదర్శకాలు ఉన్నాయని, ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పట్ల ప్రజల నిర్లక్ష్య ధోరణి వీడాలని అన్నారు. ప్రతి సంవత్సరం దేశంలో జరిగే లక్షా 70 వేల ప్రమాదాలలో లక్షా 30 వేల ప్రమాదాలు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం వల్ల నివారించవచ్చని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల దురదృష్టవశాత్తు ప్రమాదాలు జరిగినా ప్రాణాలు కాపాడుకోవచ్చు అని అన్నారు. రోడ్డు పై ప్రమాదాలు క్షణ కాలంలో జరుగుతాయని, వీటిలో చనిపోయే వారిలో 75 శాతం పైగా కుటుంబ పోషకులే ఉంటున్నారని, మన నిర్లక్ష్యం వల్ల మన కుటుంబాలు నష్టపోతున్నారని, ప్రతి ఒక్కరు రొడ్డు భద్రతా ప్రమాణాల పాటించాలని అన్నారు. రొడ్డు పై మనం బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. టి జంక్షన్ దగ్గర ఊర్లలో నుంచి మెయిన్ రోడ్డు కు వచ్చే సమయంలో ఒకటి రెండు సార్లు రోడ్డుకు ఇరు వైపులా చూసుకోవాలని, ఇతర వాహనాలనం ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ అధికారులు సిబ్బంది చే రోడ్డు భద్రత ప్రమాణాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్ పెక్టర్ ఎం. మధు, సంబంధిత ఆర్.టి.ఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడకుండి మళ్లీ అందరిని గెలిపించుకునే బాధ్యత నాది

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**





(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //జనవరి 25 హుజురాబాద్)

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్లను మళ్లీ గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. శనివారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల్లో కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో ప్రజలకు అభివృద్ధి పనులు అందించారని కొనియాడారు. పదవీ విరమణ తర్వాత కూడా ప్రజల సమస్యలపై పోరాడుతూ, సంబంధాలను కొనసాగించాలంటూ కౌన్సిలర్లకు సూచించారు."ప్రజా సమస్యలపై ఎప్పుడూ స్పందిస్తాను"ఎమ్మెల్యేగా తనను గెలిపించడానికి కృషి చేసిన కౌన్సిలర్లను మళ్లీ గెలిపించుకోవడం తన బాధ్యత అని పాడి కౌశిక్ రెడ్డి చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చే ప్రజా సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.రాబోయే ఎన్నికల వరకు ప్రజల మధ్యలోనే ఉంటూ, వారి అవసరాలను తీర్చడంలో తాను కీలక పాత్ర పోషిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంబంధిత సమస్యలు వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యతో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు."గతంలో చేసిన అభివృద్ధి మా బలం – రాబోయే గెలుపు మా లక్ష్యం!" హుజురాబాద్ ప్రజల ఆకాంక్షలను సాధించడంలో ఎల్లప్పుడూ ముందుండే ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేసిన పాడి కౌశిక్ రెడ్డి.

# కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేయాలి

**-కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండమడుగు నర్సింహ డిమాండ్**





యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.25)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి స్థానిక కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండమడుగు నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అభయహస్తం పేరుతో ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలతో పాటు,ఇండ్లు,ఇళ్ల స్థలాలు,ప్రభుత్వ భూముల పంపిణీ,దళిత వాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు లాంటి అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్న ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్నా ఎస్సీ సంక్షేమం కోసం ఉన్న ఎస్సీ కార్పొరేషన్ కు ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం చాలా దారుణమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నూటికి 18% పైగా దళితులు ఉంటే వారి సంక్షేమం గురించి పట్టించుకోవడంలేదని ఆవేదన వెలిబుచ్చారు.నేటికీ దళితులు విద్య,వైద్యం,ఉపాధికి,దళిత వాడల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని అన్నారు.పాలకులు మారుతున్నారు తప్ప దళితుల బతుకుల్లో మార్పులు మాత్రం రావడంలేదని తెలిపారు.నేటికీ అనేక రకాలైన వివక్ష రూపాలు ఎదుర్కొంటున్నారని,కులాంతర వివాహాలు చేసుకుంటే హత్యల గురవుతున్నారని అన్నారు.కులాంతర వివాహేతుల సంక్షేమం కోసం ఆర్థిక సహాయం అందిస్తామన్న ఈ ప్రభుత్వాలు వందల మంది ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకుంటే నేటికీ వారికి సహాయం అందిస్తలేరని ఇప్పటికైనా వారికి రావలసిన ఆర్థిక సహాయం వెంటనే విడుదల చేయాలని,వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.వీటి అమలు కోసం రానున్న కాలంలో దళితులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా మాజీ కార్యదర్శి సిరుపంగి స్వామి,కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ పాల్గొని మాట్లాడగా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గ్యార అశోక్,అబ్దుల్లాపురం వెంకటేష్,వడ్డేపల్లి యాదగిరి,జిల్లా సహాయ కార్యదర్శి పాపగళ్ళ లింగస్వామి,జిల్లా కమిటీ సభ్యులు మంద కిరణ్,కొంపెల్లి గంగయ్య,ఎటెల్లి నర్సింహ,కొంపెల్లి అనిల్,పోలపాక గణేష్,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక.

## ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కొమిరె జనార్ధన్, మాలోత్ సురేష్

జన సముద్రం న్యూస్ జనవరి 25 మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ శ్రీ కోదండ రామచంద్రస్వామి ఫంక్షన్ హాల్లో ప్రజా ప్రెస్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష కార్యా వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో అధ్యక్షుడిగా కొమిరె జనార్ధన్ ని ప్రధాన కార్యదర్శిగా మాలోత్ సురేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, నేడు సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందని జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదలుగా నిలిచి ప్రజా సమస్యలను ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకెళ్తూ, ప్రభుత్వ ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్నారు. అలాంటి వారిపై నేటి సమాజంలో రకరకాల దాడులు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి అలాంటి వారి పక్షాన నిలబడి జర్నలిస్టుల సమస్యలపై సమస్యల పరిష్కార దిశగా నిరంతరం పోరాటం చేస్తామని వారన్నారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులు మట్ల కిషోర్ కేదాస్ సుధాకర్ చాపల కృష్ణారెడ్డి, సహాయ సహాయ కార్యదర్శిలుగా చిలకమర్రి గురు ప్రసాద్, పల్లెపంగు ఉపేందర్ అట్టూరి సంజయ్, ట్రెజరీలుగా పగడాల రామారావు, శెట్టి తామస్, ఓరుగంటి శ్రీకాంత్, కమిటీ సభ్యులుగా మందుల గణేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అక్కన్న మాదన్న దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.25)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామంలోని అక్కన్న మాదన్న దేవాలయ నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.దేవాలయ కమిటీ చైర్మన్ గా కవాడపు శివారెడ్డి,ధర్మకర్తలుగా దండెం ప్రభాకర్,గాండ్ల నాగేష్,దండెం రవీందర్,జస్వంత్ సింగ్,శ్రీమన్నారాయణ,మునిగళ్ళ కొండల్,కందాడి రమణమ్మ లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెలిమ శ్యామ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ,సీనియర్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,సంధిగారి బసవయ్య,బండారు ఆగమయ్య గౌడ్,కొమ్మిడి సుభాష్ రెడ్డి,ఎరుకల పాండు రంగం గౌడ్,మన్నె బాలరాజు,జిట్టా అమరేందర్ రెడ్డి,సంకూరి కృష్ణ,పంజాల పెంటయ్య గౌడ్,బద్దం వాసుదేవ రెడ్డి,గంగాధరి శంకరయ్య,ప్రతాప్ రెడ్డి,రంగోల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ కాస్ట్ వోల్వో ఆపరేటర్లకు హెచ్ఎంఎస్ మద్దతు,

జన సముద్రం న్యూస్ జైపూర్ జనవరి 25 :మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ లో పనిచేస్తున్న ప్రైవేటు వాల్వో ఆపరేటర్ల పోరాటానికి హెచ్ఎంఎస్ యూనియన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందనీ హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు తెలియజేశారు. శ్రీరాంపూర్ హెచ్ ఎం ఎస్ బ్రాంచ్ కార్యాలయంలో ప్రైవేట్ వాల్వో ఆపరేటర్ల అందరితో శనివారం సమావేశం నిర్వహించారు.గత కొన్ని సంవత్సరాలుగా వాల్వో ఆపరేటర్లు అనేక సమస్యలతో బాధపడుతున్న సింగరేణి యాజమాన్యం చొరవ చూపినప్పటికీ జివిఆర్ కంపెనీ యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనీ తెలియజేశారు. ప్రధానంగా సుప్రీంకోర్టు సూచన ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ఆపరేటర్లను ఆర్థిక , శ్రమ దోపిడీకి జివిఆర్ కంపెనీ గురిచేస్తుందనీ, తమ సమస్యలను చెప్పుకునే స్వేచ్ఛ కూడా హరించి వేస్తున్నారు. 14 డిమాండ్లతో వాల్వో ఆపరేటర్లు గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న గాని సమస్యలు పరిష్కారం కోసం ఎలాంటి చొరవ చూపడం లేదనీ,గతంలో ఆరు రోజులు సమ్మె చేసిన తరువాత స్థానిక పోలీసు సమక్షంలో సమస్యలన్నీ జనవరి 25 తేదీ లోపు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి విస్మరించారనీ, గత్యంతరం లేకనే మళ్లీ సమ్మె మొదలు పెట్టామని, కాంట్రాక్టు వాల్వో ఆపరేటర్ల పై కక్ష సాధింపు చర్యలు చేపడుతూ ఉద్యోగం నుండి అక్రమంగా తీసివేయడం జరుగుతుంధని, సమ్మె విచ్ఛిన్నం చేయడానికి స్థానికేతరులతొ పని చేయించుకుంటున్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం జెవిఆర్ యాజమాన్యం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ లో స్థానికేతరులు అందర్నీ వాపస్ పంపించి 610 జీవోను అమలు చేయాలని , న్యాయమైన 14 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేనిచో హెచ్ఎంఎస్ యూనియన్ వోల్వో ఆపరేటర్లకు అండగా ఉండి ప్రత్యక్ష పోరాటాలు, ఆందోళనలు చేపడతామని శ్రీరాంపూర్ హెచ్ ఎం ఎస్ బ్రాంచ్ కమిటీ తరఫున హెచ్చరిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శిఅనిల్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా, వోల్వో కార్మికులు,హెచ్ఎమ్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం 26,జనవరి,2025

## మనవ భవిష్యత్తు మార్గాన్ని నిర్ణయించడానికి ఓటు ఒక ఆయుధంగా ఉండాలి
## జన్నారం మండల తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖం

ఖానాపూర్ నియోజకవర్గ
జనసముద్రం న్యూస్ జనవరి 25

మన భవిష్యత్తు మార్గాన్ని నిర్ణయించడం కోసం అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, జన్నారం మండల తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ అన్నారు ప్రజాస్వామ్యం బలోపేతానికి ఓటు హక్కు ఒక్కటే మార్గం నేషనల్ ఓటర్ దినోత్సవం సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితలో పేరు నమోదు చేసుకోవాలని యువతని కోరుతున్నం ప్రజాస్వామ్యం పరిపుష్టి కావాలంటే దేశంలోని ప్రతి పౌరుడు బాధ్యత వహించాలి హక్కుల కోసం పరితపించే ముందు తమ బాధ్యతను కూడా తెలుసుకోవాలి సమర్ధవంతమైన నాయకులకు ఓటు వేస్తేనే దేశం మరింత ముందుకు వెళుతుంది. అని వివరించారు.



ఓటుహక్కునిఅందరు వినియోగించుకొని ఆదర్శవంతమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించాలి. అని అన్నారు

## దళితునిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి.**
**-తగు న్యాయం జరుగకపోతే ఉద్యమిస్తాం.**
**-అంబేద్కర్ సంఘం,సీపీఐ పార్టీ అధ్యక్షులు రాందాస్, దేవవరం.**

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: జనవరి 25:
దళితునిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల అంబేద్కర్ యువజన సంఘం, సీపీఐ పార్టీ మండల అధ్యక్షులు ముల్కల రాందాస్, మేదరి దేవవరం లు తెలిపారు.
శనివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బాధితునితో కలిసి మాట్లాడారు. బాధితుడు అవునూరి రాజయ్య తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని రంగపేట గ్రామ శివారులో తన పొలంలో మిల్కూరి మల్లేష్ అనే వ్యక్తి సుమారు తన 20 మంది




అనుచరులతో వచ్చి ట్రాక్టర్ తో దౌర్జన్యంగా పంటను ధ్వంసం చేశాడన్నారు. తన పొలంలోని నాటు వేసిన పంటను ఎందుకు ధ్వ%శీ%సం చేస్తున్నారని ప్రశ్నించగా, ఇది నా పొలం అని, మాదిగ నా కొడుకా అంటూ కులం పేరుతో దూషించడన్నారు. అంతేకాకుండా తనపై దాడి చేసి గాయపర్చినట్లు విలేకరుల ముందు దెబ్బలను చూపిస్తూ రోదించాడు. తనను కుటుంబాన్ని చంపుతామని తీవ్రంగా బెదిరించినట్లు వివరించాడు. తనకు పోలీసులు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం, సీ పీ ఐ నాయకులు మాట్లాడుతూ మండలంలోని రంగపేటతో పాటు పలు గ్రామాల్లో దళితుల భూములను లాక్కొని దాడులు చేయడం ఎంత వరకు న్యాయమన్నారు. బడుగు బలహీన వర్గాలతో కొందరు ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ భూములు లాకుంటున్నారని మండిపడ్డారు.
దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలనిలేనిచోపెద్దఎత్తునఉద్యమిస్తామన్నారు.
ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి భైరం రవి, ఉపాధ్యక్షుడు ప్రేమ్ సాగర్, నాయకులు పెండెం సత్తయ్య, తోట మల్లేష్,రమేష్, కాంతయ్య, నర్సయ్య, యేసన్న, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి ఆరేండ్లు కేంద్రమంత్రిగా ఉండి తెలంగాణకు ఏం చేశారు..?

**- దావోస్ నుంచి సీఎం రూ.లక్ష 79 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారు**
**- తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కించపరిచేలా కిషన్ రెడ్డి వ్యాఖ్యలు సరైనది కాదు**
**- అభివృద్ధిని అడ్డుకోవడం ముఖ్యమంత్రిని బదనాం చేయడమే కిషన్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు**
**- భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్..**

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గత పదేళ్లు కేంద్రమంత్రిగా ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్ని నిధులు తెచ్చావు..? తెలంగాణ రాష్ట్రానికి ఏమైనా కొత్త ప్రాజెక్టు తీసుకువచ్చారా..? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్అన్నారు. బీఆర్ఎస్ నాయకులతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకొని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ ఆర్థిక దిగ్గజాల ముందు ఉంచి రూ. లక్ష 79 వేల కోట్ల పెట్టుబడులు తీసుకువస్తే కిషన్ రెడ్డికి ఏం నొప్పి అని విమర్శించారు. బీఆర్ఎస్ పాటనే కిషన్‌రెడ్డి పాడుతున్నారన్నారు. రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాని మీరు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తారా? అని మండిపడ్డారు.
"దావోస్‌కు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పెట్టుబడుల కోసం వెళ్లలేదా? బీజేపీ ముఖ్యమంత్రులతో పోటీ పడి కంపెనీలను ఆకట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చారు.. తన ప్రసంగంతో పెట్టుబడి దారులను సీఎం రేవంత్ రెడ్డి ఆకట్టుకున్నారు.. సీఎం రేవంత్ రెడ్డి స్పీచ్‌కు పెట్టుబడిదారులు ఫిదా




అయ్యారు.. దావోస్ నుంచి తీసుకువచ్చిన పెట్టుబడులను చూసి కిషన్ రెడ్డి గర్వించాలి.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు కేంద్రం సహకరించాల్సింది పోయి విమర్శలా? కిషన్ రెడ్డి శాపనార్థాలు పెట్టేలా మాట్లాడటం సరైనది కాదు.. చేతనైతే రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టులు తీసుకురావాలి.. పేదలకు ఉపయోగపడే ఒక్క పథకమైనా బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకువచ్చిందా? ఎక్కడైనా రైతు రుణమాఫీ చేశారా? కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారు.. పేదల కోసం పథకాలు ప్రవేశపెట్టింది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వాలే.. అని బర్రె జహంగీర్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చేసిన కృషిని విమర్శిస్తున్న కిషన్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు.

## సరస్వతి క్షేత్రంలో వసంత పంచమి మహోత్సవాలు
## -క్షేత్రధర్మకర్త బ్రహ్మశ్రీ అష్టకాల విద్యా మనోహర శర్మ

జనసముద్రం న్యూస్ కోహెడ జనవరి 25:
( కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం సమీపములోని అనంతసాగర్ లో కొలువుతీరిన సరస్వతీ క్షేత్రంలో 35వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 3 నుండి మూడు రోజులపాటు జరగనున్నట్లు ఆలయ క్షేత్ర ధర్మాధికారి బ్రహ్మశ్రీ అష్టకాల విద్యా మనోహర శర్మ ఆయన సోదరుడు బ్రహ్మశ్రీ అష్టకాల విద్యా చరణ్ శర్మ తెలిపారు.
దేశంలోనే మొట్టమొదటి అయిన నిలబడియున్న వీణపాణి సరస్వతి క్షేత్రంగా ఈ ప్రాంతంలో అత్యంత ప్రసిద్ధ క్షేత్రంగా అనంతసాగర్ విరాజిల్లుతున్నది. బ్రహ్మశ్రీ అష్టకాల నరసింహారామ శర్మ కృషితో ఈ ఆలయం నిర్మితమైనది. ప్రతి సంవత్సరము వసంత పంచమి, ఆలయ ప్రతిష్టాపన జరిగిన పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగే ఉత్సవాలలో భాగంగా
ఈ ఏడు మాఘ శుద్ధ చవితి ఆదివారము ఫిబ్రవరి 2వ తేదీ నుండి మాఘ శుద్ధ షష్టి మంగళవారం ఫిబ్రవరి 4వ తేదీ వరకు ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నట్లు వారు వెల్లడించారు. ఫిబ్రవరి 2వ తేదీన కలశస్థాపన, ఉపచార పూజలు, సరస్వతీ అమ్మవారికి మహాభిషేకం, అగ్ని ప్రతిష్ట , శ్రీ సరస్వతీ మంత్ర హవనము, కుంకుమార్చనలు, అక్షర స్వీకారములు సాయంత్రము పల్లకి సేవ కొనసాగుతుందని



తెలిపారు. అలాగే ఆముదాల మురళి శతావధాని చే అష్టావధానం కార్యక్రమము ఉంటుందని, ప్రదోష పూజ, మహా హారతి అలాగే కుమారి శివ్యా శ్రేయ నత్య ప్రదర్శన ఉంటుందని తెలిపారు. సోమవారం మూడవ తేదీన శ్రీ సరస్వతీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వసంత పంచమి పర్వదినం సందర్భముగా అక్షరాభ్యాసము కార్యక్రమాలను నిర్వహిస్తామని, రథోత్సవం ఉంటుందని సాయంత్రము ధార్మిక ప్రవచనాలలో భాగంగా బ్రహ్మశ్రీ గన్నమరాజు గిరిజా మనోహర బాబు హనుమకొండ వారిచే ధార్మిక ప్రవచనం ఉంటుందని తెలిపారు. కుమారి సాయి రాజశ్రీ నాట్య ప్రదర్శన ఏర్పాటు చేశామని వివరించారు. అలాగే మంగళవారం నాలుగవ తేదీన కుంకుమార్చనలు, బ్రాహ్మణస్పతి సూక్త హవనము, పూర్ణాహుతి ఇలాంటి కార్యక్రమాలతో పాటుగా



బ్రహ్మశ్రీ అష్టకాల విద్యా మనోహర శర్మ ధార్మిక ప్రవచనం,అన్న ప్రసాద కార్యక్రమాలు ఉంటాయని వివరించారు బ్రహ్మశ్రీ పారువెల్ల శ్రీధర శర్మ, బ్రహ్మశ్రీ గౌరీభట్ల నాగరాజ శర్మ లచే వైదిక నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. ఆధ్యాత్మిక చింతన పరులు, భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారి కృప కు పాత్రులు కావాలని క్షేత్ర ధర్మాధికారి విద్యా మనోహర శర్మ, ఆయన సోదరుడు విద్యాచరణ శర్మలు వివరించారు.

## ఘనంగా టాటా ఇన్సూరెన్స్ సంకల్ప యాత్ర..




దామరచర్ల మండలం.జనవరి 25
.(జనసముద్రం న్యూస్):

టాటా ఇన్సూరెన్స్ సంకల్పు యాత్రని మిర్యాలగూడ బ్రాంచ్ వారు ఘనంగా నిర్వహించారు,ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో సంకల్పయాత్ర చేపట్టారు,ఇట్టి సందర్బంగా వారు మాట్లాడుతూ టాటా ఇన్సూరెన్స్ ఫౌండర్ రతన్ టాటా ప్రతి సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా ఇన్సూరెన్స్ తీసుకురావడం అద్భుతంగా ఉందని ఇంత అనుకూలమైన ఇన్సూరెన్స్ ఎక్కడ ఏ కంపెనీలో లేదని టాటా ఎఐఎ ఇన్సూరెన్స్ దొరకడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు,భీమా చేయండి ధీమాగా ఉండండి ఇన్సూరెన్స్ ఫర్ ఆల్ అంటూ స్లోగమ్స్ ఇచ్చుకుంటూ హౌసింగ్ బోర్డ్ లోని టాటా ఆఫీస్ నుండి సాగర్ రోడ్డు హైవే వరకు ర్యాలీ నిర్వహించారు,ఇట్టి ర్యాలీ ని ఎంఇవో బాలాజీనాయక్,వన్ టౌన్ ఎసై సైదిరెడ్డి జెండాఊపిప్రారంభించారు,నేటివేగవంతమైనప్రపంచంలో ఒక వ్యక్తి భవిష్యత్తులో ఏం ఎదుర్కోవాల్సి ఉంటుందో కచ్చితంగా తెలియదు మార్కెట్‌లోని వివిధ ఆర్థిక సాధనాలువినియోగదారులకుపెట్టుబడిసేవింగ్స్‌మార్గాలను అందించడం ద్వారా భవిష్యత్తుకు భద్రతను ఇస్తాయ,
.ప్రతికూల,ఆర్థిక సంక్షోభం సమయంలో టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ ఉపయోగకరమన్నారు.ఇట్టి కార్యక్రమంలో న్యాయవాది రవి నాయక్,మేనేజర్,బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్,వంశీ,లీడర్స్‌ప్రవీణ్,నూకలరాంరెడ్డి,రంజిత్,సతీష్,రామూర్తి,నరసింహారెడ్డి,కిషోర్,రమణ రెడ్డి,దనయ్య గౌడ్ శ్రీనివాస్,కిరణ్,వెంకట్ రెడ్డి,శ్రావణ్ రెడ్డి,ఉమాపతి మహేష్,భవాని,మహా లక్ష్మయ్య,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోద్ కుమార్ ను పరామర్శించిన రాజగోపాల్ రెడ్డి
## పొత్తక్ రోజా చిత్రపటానికి నివాళులర్పించిన రాజగోపాల్ రెడ్డి

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
ఇటీవల సతివియోగం పొందిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారిని ఈరోజు మునుగోడు శాసనసభ్యులు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ, శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీనా నగర్ లోని వారి స్వగృహంలో పరామర్శించడం జరిగింది అంతకుముందు వారి నివాసం వద్ద ఏర్పాటుచేసిన మృతి చెందిన పోత్నక్ రోజా గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది వారి కుమారులు కుటుంబ సభ్యులను పరామర్శించి మరియు క్షేమాలు తెలుసుకోవడం జరిగింది ప్రమోద్ కుమార్ గారికి దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని వారి కుటుంబానికి మరి సతీమణి గారి మృతి తీరని లోటు అని ఎవరూ పూడ్చలేనిదని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం పార్టీ కుటుంబమంతా వారికి అండదండగా ఉంటామని అన్నారు అంతకుముందు ఉదయం ప్రమోద్ కుమార్ గారిని రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి



,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి పరామర్శించి రోజా గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ



సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, కౌన్సిలర్లు కైరం కొండ వెంకటేష్, వడిచెర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్,ఈరపాక నరసింహ ,పడి గల రేణుకా ప్రదీప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, ముత్తు గ్యాస్ చిన్న , రంగ శ్యామ్ గౌడ్, పుట్టగిరి ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుర్వంగ చంద్రు,నాగరాజ్‌కాలేస్వాతి ,తదితరులు పాల్గొన్నారు

## బిసి రాజకీయ యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ చేసిన
## హుజురాబాద్ నియోజకవర్గం తీన్మార్ మల్లన్న టీం

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి /
/జనవరి 25 కమలాపూర్)

వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో బీసీల ఐక్యత, బీసీలలో చైతన్యం నింపడం, బీసీల రాజకీయ వాటా కోసం చేస్తున్నటువంటి ఈ భారీ బహిరంగా సభను నిర్వహించడం జరుగుతుంది అని ఎం ఎల్ సి తీన్మార్ మల్లన్న ప్రకటించడం జరిగింది. దీనిలో భాగంగా బీసీ ఆజాద్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి కొంగంటి రాజుకుమార్ అధ్యక్షతన అన్ని మండలాల అధ్యక్షుల టి.ఎం.టి సభ్యులు నియోజకవర్గంలో సైకిల్ యాత్ర చేసి బీసీలను వరంగల్ సభకు ఆహ్వానించడం జరిగింది.
దీనిలోభాగంగాశనివారంరోజుహుజురాబాద్‌నియోజకవర్గ తీన్మార్ మల్లన్న టీం కొంగంటి రాజుకుమార్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ రాజకీయ యుద్దబేరి సభ పోస్టర్ ఆవిక్షరించడం జరిగింది.
అనంతరం సభకు సంబంధించినా కరపత్రాలను



ప్రజలకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమలాపూర్ తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు కోవరాజు సాగర్, ఉపాధ్యక్షులు పెనుకుల మోహన్ , నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి కోలుగురి ప్రవీణ్,జమ్మికుంట తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు కుమార్, ఉపాధ్యక్షులు ముస్తఫ్ఫా, ఇల్లంతాకుంట టి ఎం టి అధ్యక్షులు దేవరాజ్, నియోజకవర్గ టి.ఎం.టి సభ్యులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ.

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు చామల కిరణ్ కుమార్ ఆస్ట్రేలియా టూర్ ముగించుకుని స్వదేశానికి వచ్చిన బోనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని చామల కిరణ్ యువసేన అధ్యక్షుడు హిరేకర్ శ్రీనివాస్ అద్వర్యంలో ఘనంగాస్వాగతం పలికి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ ను చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంచేపట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుంటుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వము విదేశీపెట్టుబడును లక్ష 35వేల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చి వివిధ కంపెనీల ను ద్వారా సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలను పెంపొందించిన ఉన్నారని అన్నారు మునుపెన్నడి



లేని విధంగా పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడును రావడానికి ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల




బాలరాజ్, ఎస్సీ రాష్ట్ర కన్వీనర్ పు లిగిల్ల బాలయ్య, యుగంధర్ అడ్వకేట్, రామ్మోహన్ మల్లికార్జున్ రెడ్డి, జైపాల్, గుమ్మిడి రమేష్ , శివకుమార్ ,బాంబు శీను, గంగినేనిహరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

**- తెలంగాణ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి.**
**- మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభత్సవాలు చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**



మహేశ్వరం, జనవరి 25, (జనసముద్రం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తామని బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్ పేట్ ,బడంగ్ పేట్, జల్ పల్లి ,మహేశ్వరం, కందుకూరు మండలాలలో 10 కోట్ల పైచిలుకు రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజా సంక్షేమానికి కట్టుబడి ప్రజాపాలనను కొనసాగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ప్రజా పాలనను కొనసాగించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన తెలిపారు.

అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పాలనను కొనసాగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే రాజకీయాలకు స్వస్తి పలికి సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, బడంగ్ పేట్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, తుక్కుగూడ చైర్ పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్, వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి, కమిషనర్లు జ్ఞానేశ్వర్, వెంకట్రాం, వాణిరెడ్డి నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, అమరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రఘు మారెడ్డి ,సునీత అంధ్యానాయక్, నాయకులు వత్తుల రఘుపతి ,ప్రశాంత్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, ఇజ్రాయిల్ , రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పులిమామిడి లక్ష్మీనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి, మంత్రి బాల్ రాజ్ ,శివగంగ దేవాలయ చైర్మన్ అల్లే కుమార్, మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్ , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షురాలు సమతా ప్రకాష్ , గడకూటి జంగయ్య, రాములు , మాజీ ఉప సర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి, కటికల మైసయ్య, సుభాష్ ,నారాయణ,రాజునాయక్,అందుగులసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ లో'విశ్వబ్రాహ్మణ వేదవిద్వాన్మహాసభ, పంచదాయిల ఆత్మీయ సమ్మేళనం'

తొర్రూర్ డివిజన్
జనసముద్రం న్యూస్ జనవరి - 25

విశ్వబ్రాహ్మణుల ఐక్యతను సమాజానికి చాటి చెప్పాలి ఆచార వ్యవహారాలు సంప్రదాయాలు , సంస్కృతి పరిరక్షణలో విశ్వబ్రాహ్మణ పురోహితులు సనాతన ధర్మ పరిరక్షణలో విశ్వబ్రాహ్మణ వేద పండితులు విశ్వబ్రాహ్మణ ఆచార వ్యవహారాలు సంప్రదాయాలు , సంస్కృతి పరిరక్షణలో అనాది నుండి విశ్వబ్రాహ్మణ పంచదాయిలు విశేష కృషి చేస్తూన్నారని అష్టవదాని పీఠాధిపతులు వాస్తు పండితులు వేద పండితులు అన్నారు. తొర్రూర్ మండల కేంద్రంలో పురోహిత అర్చక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక తొర్రూర్ లోని తిరుమలఫంక్షన్‌హాల్‌లో'విశ్వబ్రాహ్మణవేదవిద్వాన్మహాసభ,పంచదాయిలఆత్మీయసమ్మేళనం'కార్యక్రమంను నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వబ్రాహ్మణ అష్టావదాని,పీఠాధిపతులు వాస్తు పండితులు వేద పండితులు మాట్లాడుతు..

దేశంలో సనాతన ధర్మ పరిరక్షణలో విశ్వబ్రాహ్మణ



వేద పండితులు ప్రధాన భూమిక పోషిస్తున్నారు.

సనాతన వైధిక బ్రాహ్మణులైన విశ్వబ్రహ్మణులు వేద శాస్త్రాలను అభ్యసించాలన్నారు. విశ్వబ్రాహ్మణ వేద పండితులు, విశ్వబ్రాహ్మణ పంచదాయిలు విద్యా వైజ్ఞానిక, సామజిక, ఆర్థిక, రాజకీయ పరంగా ఎదగాలన్నారు..

ఈ సందర్భంగా తొర్రూర్ మండల పురోహిత అర్చక సంఘంఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వతపస్వి. అష్టావధాని బ్రహ్మశ్రీ రామడుగు నరసింహాచార్య స్వామి గారు. సభ అధ్యక్షులు ఇటికేల విశ్వ ప్రకాశచార్యులు. బొల్లోజు రత్నమాచార్యులు. కల్లూరి నాగేంద్రచార్యులు. గుండోజు నాగర్జునచార్యులు. కారెంపూడి కృష్ణమూర్తి సిద్ధాంతి. ఇడమకంటి జనార్ధనశివచార్యులు. అత్తలూరి బాలశంకర శాస్త్రి. ఎర్రోజులక్ష్మణాచార్యులు.తాడూరి మోహనాచార్యులు. కందుకూరి వెంకటసత్య బ్రహ్మాచార్యులు. దూదికట్ల ప్రకాశచార్యులు. ఆకోజు రామ్మోహనాచార్యులు.

కల్లూరి ఈశ్వరీ దేవి శ్రీధరాఆచార్యులు. మారోజు సదానందాచార్యులు.సనాతనాచార్యులు. పాల్గొన్నారు తొర్రూరు మండలం విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘగౌరవఅధ్యక్షులుపూసాలకరుణాకరాచార్యులు. అధ్యక్షులు రామగిరి విక్రమ్ శర్మ. ప్రధాన కార్యదర్శి రాగి ఈశ్వర్ ప్రసాద్. కోశాధికారి ఇటికెల రాజేంద్రప్రసాదా చార్యులు. ఉపాధ్యక్షులు జగదీశ్వర ఆచార్యులు. దాసరోజు రామాచార్యులు సహాయ కార్యదర్శిపబ్బోజుప్రవీణ్ శర్మ. గౌరవ సలహాదారులు యెదులపురం సోమేంద్రచార్యులు. ముత్తోజు శంకరాచార్యులు. వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరోజు హృతిక్ శర్మ విశ్వబ్రాహ్మణ పంచదాయిలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ముద్దు బిడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే మంత్రి లేకపోతే ముఖ్య మంత్రి అవుతాడు అని అంటున్న ప్రజల మనిషి రాజన్న







జనసముద్రం న్యూస్ ప్రతినిధి

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని చిన్న కొండూర్ రోడ్డు గాంధీ పార్క్ లో శనివారం జరిగిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ట సదస్సులో మున్సిపల్ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ..

రాష్ట్రంలోనిఎదురులేనినాయకుడిగా ఎదిగినటువంటి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే మంత్రి అవుతాడు లేకుంటే ముఖ్యమంత్రి అవుతాడు అని కొనియాడారు.

రాజకీయాలలో డబ్బును సంపాదించేందుకు కోసం వచ్చిన వ్యక్తి కాదు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

ప్రతిక్షణం ఆయనకు అభివృద్ధి ముఖ్యం 119 నియోజకవర్గాల్లో మునుగోడు నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచడం కోసం అహర్నిశలు కష్టపడుతున్న నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాష్ట్రంలో క్రైమ్ రేట్లో అతి తక్కువ క్రైమ్ రేట్ తో ఉన్న ప్రాంత మునుగోడు నియోజకవర్గం

దానికి కారణం ఆయన చేపట్టిన బెల్ట్ షాప్ ల షాపుల నిర్మూలన కార్యక్రమం.

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఏ నాయకుడు చేయని విధంగా పదవికి రాజీనామా చేసి మునుగోడుని రాష్ట్రంలోనే దేశంలోనే తెలిసేలా చేసిన ఘనత రాజగోపాల్ రెడ్డి మన ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి త్వరలో మంత్రి పదవి రావాలనీ తెలంగాణలో ఆయనకున్న అభిమానులందరూ మరియు మునుగోడు ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.

చౌటుప్పల పట్టణాన్ని 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

స్థానిక గాంధీ పార్కులో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఏర్పాటుచేసిన స్టాళ్లను, 601 గాంధీ ప్రతిమలను, ప్రదర్శనను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి 100,మంది విద్యార్థుల మధ్య కూర్చుని చరకా తిప్పిన రాజగోపాల్ రెడ్డి అని అన్నారు

ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పప్పు రాజు గౌడ్, Ex జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,గాంధీ గ్లోబల్ మండల అధ్యక్షురాలు శ్రీమతి వెన్ రెడ్డి సంధ్య, మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సురవి నరసింహా గౌడ్, యూత్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

జనసముద్రం న్యూస్ భీమారం జనవరి 25:
15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జనవరి 25ను పురస్కరించుకొని భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఓటు ప్రాముఖ్యత గురించి అవగాహన ర్యాలీ చేపట్టారు, భీమారం తహసిల్దార్ సదానందం మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్యం దేశమని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కుకై నమోదు చేసుకోవాలని ప్రభుత్వం నిర్వహించే ఎన్నికలలో భాగస్వామ్యం కావాలని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు,




మండల వ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో, ఎంపీడీవో మధుసూదన్, ఎంపీవో సతీష్ రెడ్డి,



రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్రవంతి, పాల్గొన్నారు

# ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన తహసీల్దార్

జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : అశ్వారావుపేట మండల కేంద్రంలోని రింగ్ రోడ్డు సెంటర్లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తాహశీల్దార్ కృష్ణ ప్రసాద్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులతో భారత దేశ పౌరులం అయినామేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత,ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడి లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్ణయంగా ఓటు చేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము.

అని ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులతో.విద్యార్థుల తో ఈ



కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సీఐ కరుణాకర్. ఎస్సైలు యయాతి రాజు. రామ్మూర్తి. ఉపాధ్యాయులుటీచర్స్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# భీమా పరిహారం చెల్లింపు



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //జనవరి 25 హుజురాబాద్)

హుజురాబాద్ పట్టణంలోని మాధవ పురుషుల పొదుపు సంఘం లో సభ్యునిగా ఉంటూ అనారోగ్యంతో గత మూడు నెలల క్రితం మరణించిన నల్లగోని రవి సన్నాఫ్ కొమురయ్య ,వయసు 52 సంవత్సరాలు అనునతనికి కొడుకు మరియు నామిని గా ఉన్న నల్లగొని నవీన్ కి శనివారం రోజు సంఘం కార్యాలయంలో అభయ నిధి మరియు ఇన్సూరెన్స్ ప్రయోజనాలు 40 వేల రూపాయలను సంఘం అధ్యక్షుడు తొర్రి రవి , పాలకవర్గ సభ్యులు పసుల స్వామి, దండగుడు అశోక్ , మామునూరు ప్రవీణ్ , తాండవరం విష్ణుమూర్తి,పుల్లూరు యాదగిరి, గణకులు ప్రతాప మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మార్కెట్ చైర్మన్ కు ఘనంగా సన్మానం





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు కనుకుంట్ల రేఖ బాబురావు మరియు డైరెక్టర్ తాడూరు నరసింహ చిన్నం శ్రీనివాస్ గార్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హేరే కార్ శ్రీను హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ మైనార్టీ రాష్ట్ర నాయకులు తాయారు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి కరీం జానీ నరసింహ మహేష్ పాండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అతి చిన్న వయసులోనే కవితల పుస్తకం రాసిన హుజురాబాద్ విద్యార్థి

( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 25 హుజురాబాద్)

హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లి గ్రామానికి చెందిన వడ్లూరి సుదర్శన్ కుమారుడు వడ్లూరీ వేధార్థ ఎస్.ఆర్ కళాశాల నందు బీటెక్ 2వ సం. చదువుతున్న 18 సంవత్సరాల అతి చిన్నవయసు గల ఈ విద్యార్థి అబ్బురపరిచాడు.

ఈ మధ్య కాలంలో చాలా మంది విద్యార్థులు చేడు వ్యసనాలకు బానిసలై మరియు ప్రేమలు విఫలమై ఆత్మ హత్యలు చేసుకొంటున్నారు. ఇలాంటి యువతకు మనో ధైర్యం ఇచ్చి వారిని మంచి మార్గములో వెళ్ళేవిధంగా వేదార్థ ఇంగ్లీష్ భాష లో కవితల రూపకంలో పుస్తకము వ్రాసినారు.. ఇంతచిన్నవయసులో తెలంగాణ కాక భారత దేశంలోనే అతి చిన్నవయసు లో మంచి పుస్తకం వ్రాసిన క్రమంలో వీరికి వరల్డ్ బుక్ రికార్డు వారు అతన్ని పిలిపించి 19-01-25 రోజున రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ నందు అవార్డు ప్రదానం చేశారు.మరియు




రవీంద్రభారతి లొ కూడా పెద్దలు సత్కరించారు. మన గ్రామానికి చెందిన వేధార్థ ఇలాంటి అవార్డు పొందటం గర్వకారణమని పెద్ద పాపయ్య పల్లె గ్రామస్తులు వేధార్థ కు మరియు వారి తల్లి దండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలుపుతూ సంతోషపడుతున్నారు

# మాజీ ఎమ్మెల్యే పైళ్ల సమక్షంలో కాంగ్రెస్ బిజెపి పార్టీలను వీడి సొంతగుటికి బిఆర్ఎస్ లో చేరిన నాయకులు





యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్(జనవరి. 25)

బీబీనగర్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్ మరియు మాజీ బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్ లు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,బిఆర్ఎస్‌పార్టీజిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరితోపాటు మాజీ వార్డ్ సభ్యులు పొట్ట అంజి,ఎర్రోళ్ల కృష్ణ,వంగూరి పరంకుశం,కుశంగలశంకరయ్య,కుశంగలనాగయ్య,బోంఖని కృష్ణ,చింతపట్ల నాగరాజు,చింతపట్ల పాండు,మద్దోజి అశోక్,పిట్టల విజయ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,మాజీ మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,ఉద్యమ నాయకులు చెంగల్ వెంకట కిషన్ రావు,గాదె నరేందర్ రెడ్డి,ఆకుల ప్రభాకర్,రవీందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,
మండల గొర్రెల మేకల పెంపకదారుల సంఘం అధ్యక్షులు సోము రమేష్ కుర్మ మరియు బీబీనగర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు ఇన్చార్జ్ గోలి సంతోష్ రెడ్డి,సీనియర్ నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ,పంజాలరమేష్‌గౌడ్,సోమశ్రీను,మురళి,కట్ట నరేష్,నరేష్ యాదవ్,శివ,శ్రీకాంత్,జానీ పాషా,సద్దాం హుస్సేన్,రామ్ శర్మ,వెంకటేష్,కమలాకర్,రాంపల్లి జంగయ్య మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ లను సన్మానించిన గోలి పింగల్ రెడ్డి మరియు పొట్టోల శ్యామ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.25)
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలానికి చెందిన బానోత్ దేవ్ సింగ్ మరియు కొలిమిచెలిమి శ్యామ్ లు భువనగిరి మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లుగా ఎన్నికైన సందర్భంగా వారిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు కొమ్మిడి సుభాష్ రెడ్డి, ఎరుకల పాండురంగం గౌడ్,బెజ్జంకి నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు పంజాల పెంటయ్య గౌడ్,ఆలేటి నర్సింగ్ రావు,పంజాల శ్రీనివాస్ గౌడ్,రామసాని నివాస్ రెడ్డి,దూడల మధు,యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవరెడ్డి,సోమశివకుమార్,కొలను నిఖిల్ రెడ్డి,రంగోల్ల వంశీ ముదిరాజ్,ఉప్పలంచి శ్రీకాంత్,చీనాల రాజు,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



వెల్దండ,జనవరి,26(జనసముద్రం న్యూస్)
వెల్దండ మండల్ పెద్దాపూర్ గ్రామానికి చెందిన వడ్డావత్ కిషన్ నాయక్ కి మంజూరైన 46,000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి బాధ్యత కుటుంబానికి అందజేశారు,అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం బాగోలేక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ,తాలూకా వడ్డెర సంఘం అధ్యక్షుడు వరికుప్పల ఆంజనేయులు,అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఓటర్ల దినోత్సవం

జనసముద్రం న్యూస్ జనవరి.25:
జమ్మికుంట (టౌన్)ప్రతినిధి:
స్వరాజ్యం మన జన్మ హక్కు దానిని సాధించాం...... సురాజ్యం మన ఓటు హక్కుతో సాధించుకుందాం.... జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రముఖ వ్యాపారి, సామాజికవేత్త ఎం. శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.

ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణానికి పాటుపడి తద్వారా నిజమైన ప్రజాస్వామ్యాన్ని నడిపించవచ్చని దానికి ఆయుధం ఓటు హక్కు అని ఆ ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నిర్మాణంలో ప్రతి ఓటరు భాగస్వాములు కావాలని తెలియజేశారు.

గత కొంతకాలంగా తను ఓటర్లను చైతన్య పరుస్తూ దేశవ్యాప్తంగా పర్యటనలు చేశానని అందుకు ప్రజలను ఓటర్లను చైతన్యవంతం చేయడంలో భాగంగా అనేక ప్రాంతాల్లో పర్యటించి ప్రజలలో ఓటర్లలో చైతన్య పరుస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేశానని ఒక బాధ్యత గల పౌరుడిగా, సామాజికవేతగా గత పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో విస్తృతంగా పర్యటించాలని






రానున్న గ్రామస్థాయి ఎన్నికల్లో, పట్టణ మున్సిపల్, ఎమ్మెల్సీ తదితర ఎన్నికల్లో కూడా విస్తృతంగా పర్యటించి ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణంలో ఓటర్లను చైతన్య పరుస్తూ తద్వారా నిజమైన నాయకున్ని ఎన్నుకున్న పుట్టకు తన వంతు బాధ్యతాయుతంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రజాస్వామ్య సాంప్రదాయాలను విలువలను గౌరవిస్తూ కొనసాగిస్తూ స్వేచ్ఛ పారదర్శక ఎన్నికల ద్వారా సమర్థవంతమైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడమే మార్గంగా తాను శాయ శక్తుల కృషి చేస్తున్నానని భవిష్యత్తులో కూడా ఎన్నికలపై ఓటర్లను ప్రజలలో చైతన్య పరచటంలో భాగంగా నిరంతరం కృషి చేస్తానని ప్రముఖ వ్యాపారి, సామాజికవేత్త ఎం.శ్రీనివాస్ కుమార్ తెలిపారు.

## బడి బయటి పిల్లల సర్వే నిర్వహిస్తున్న సి ఆర్ పి లు



జనసముద్రం న్యూస్ కోహెడ జనవరి 25:
(కోహెడ ప్రసాదరావు)
రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ నిర్వహిస్తున్న బడి బయటి పిల్లల గుర్తింపుం ప్రక్రియలో భాగంగా సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు జనవరి 10 నుండి ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తున్నారు. సర్వేలో భాగంగా ఎలిమెంటరీ స్థాయి (6-14 సంవత్సరాలు) సెకండరీ స్థాయి (15-19 సంవత్సరాలు) వలస కార్మికుల పిల్లల గుర్తింపు అనే మూడు విభాగాలలో బడి బయటి విద్యార్థులను గుర్తించడం జరుగుతుంది, ఇప్పటివరకు వివిధ గ్రామాలలో ఇటుక బట్టీల వద్ద ఉన్న 106 మంది బడిబయటి విద్యార్థులను గుర్తించడం జరిగింది,. ఇందులో అత్యధికంగా ఇటుక బట్టీల వద్ద కలరు,
ఈ సర్వే శనివారంతో ముగియనుంది.
.మండల విద్యాధికారి రాళ్లబండి పద్మయ్య మాట్లాడుచూ విద్యకు దూరంగా బడి ఈడు పిల్లలు ఎవరు కూడా చదువుకోకుండా ఉండకూడదు అనే ఉద్దేశంతో ఈ సర్వే నిర్వహించడం జరుగుతుంది, సర్వేలో భాగంగా గుర్తించిన బడిబయటి విద్యార్థులను దగ్గరలో ఉన్న పాఠశాలలో నమోదు చేయడం జరుగుతుంది ,అదేవిధంగా ఒడిశా, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి మన మండలంలో ఉన్న ఇటుక బట్టీల వద్దకు పని చేయడానికి వచ్చిన వలస కార్మికుల పిల్లల కొరకు ఇటుక బట్టీలు ఉన్న ప్రాంతాలలోనే వర్క్ సైట్ పాఠశాలలను నెలకొల్పడం జరుగుతుందని తెలుపుతూ,

పాఠశాలల నిర్వహణకు ఇటుక బట్టీల యజమానులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు.
ఈ సర్వేలో సీఆర్పీలు వెల్ది రాజేశం, మైథం రాజు, వేముల చంద్రమౌళి, బండి రాజు, బోయిని సంపత్, ఆకారపు నిర్మల, బుర్ర శ్రీనివాస్, ఉరుమడ్ల వంశీధర్ లు పాల్గొన్నారు.

## పాఠశాలకు వంట పాత్రల పంపిణీ



జనసముద్రం న్యూస్ జనవరి 25
చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా:
చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో ప్రాథమికొన్నత, పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండడానికి వంట పాత్రలు ఇతర వంట సామగ్రిని అందజేశారు.
విద్యార్థులకునాణ్యమైన,రుచికరమైనభోజనవిద్యార్తులకు అందించాలనిపాఠశాలహెడ్మాస్టర్ గాలయ్య సూచించారు. ఈకార్యక్రమంలో యువజన నాయకులు ప్రవీన్,మహేష్, శ్రీకాంత్,ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

### మండల ఫోటోగ్రఫీ నూతన కార్యవర్గం ఎన్నిక



జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 25 మెదక్ జిల్లా
చిన్నశంకరంపేటమండలం ఫోటోగ్రఫీ నూతన కార్యవర్గాన్ని శనివారం పట్టణంలో ఆ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. మండలఅధ్యక్షుడుగా నిద్రపోయిన స్వామి, ఉపాధ్యక్షుడిగా దూడదయాకర్, ప్రధాన కార్యదర్శిగా కొమరవెల్లి మల్లేశం గౌడ్, కోశాధికారిగా గుండు సిద్ధిరాములు,దాత్రికనాగరాజులుఎన్నుకోబడ్డారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, కరస్పాండెంట్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి పట్టణంలో స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నేడు జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఎలక్షన్ విధానంపై అవగాహన కల్పించడానికి మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మరియు విధిగా ఎలక్షన్లో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్ పంతగాని అనిల్ కుమార్, వెంగల హరిప్రసాద్, అధ్యాపకులు జగన్, రాజేశం, సతీష్, కృపాకర్, అనూష, మౌనిక, రేఖ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాసాని మరణం పార్టీకి తీరని లోటు : బత్తుల వెంకటేశ్వర్లు

జనసముద్రం న్యూస్, బూర్గంపాడు, జనవరి 25.
కాసాని ఐలయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సారపాక పార్టీ కార్యాలయంలో కాసాని చిత్రపటానికి పూలదండ తో జోహార్లు అర్పించారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని కాసాని ఐలయ్య లేని లోటు రానీయమని, కష్టజీవుల తరుపున నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేసి, పోడు భూములు, ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్, రైతుల పట్ల పోరాటం చేసిన గొప్ప నాయకుడు అని, ప్రాణం పోయేంత వరకు నిరంతరం పోరాడిన ఒక మంచి వ్యక్తి అని, సుజాతనగర్ మండలంలో ఏడు పంచాయతీలు కార్పొరేట్ చేతుల్లోకి పోనివ్వకుండా కలెక్టరేట్ ధర్నాలో, ఆ గ్రామ ప్రజలతోటి పెద్ద ఎత్తున ఉద్యమించిన ఉద్యమకారుడు ఐలయ్య అని అన్నారు.



కాసానిఐలయ్య చనిపోవడం పార్టీ శ్రేణుల్లో జీర్ణించుకోలేని పరిస్థితి అని, జనవరి 26న అంత్యక్రియలు సుజాత నగరంలో జరగబోతున్నాయని సిపిఎం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన భయ్యా రాము అబిదా, పార్టీ సభ్యులు హుస్సేను, కొలూరి నాగమణి, మీనా, అన్నపూర్ణ, శివ రావులపల్లి వీరయ్య పాల్గొన్నారు.

## భవితను మార్చేది ఓటరే...





**- ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులను నిర్దేశించేది ఓటరే**
**- తాసిల్దార్ గఫర్ మియా...**

మెదక్ జిల్లా ప్రతినిధి,
జనవరి 25 (జన సముద్రం న్యూస్ ):
ప్రజాస్వామ్యవ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధమని 18 సంవత్సరాలు నిండిన భారతీయ పౌరులు ఓటరుగా నమోదు కావాలనేది ఎన్నికల సంఘం అభిమతం అని కొల్చారం తాసిల్దార్ గఫర్ మియా అన్నారు .మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కొల్చారంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల నుండి బస్టాండ్ మీదుగా కొల్చారం గ్రామంలో ని విధుల్లో ఓటు హక్కు ప్రాధాన్యత తెలిపే ప్లాకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.
భారత పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై స్థిరమైన విశ్వాసం కలిగి మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను మరియు స్వేచ్ఛ న్యాయమైన మరియు శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టుకుంటామని ప్రతి ఎన్నికలలో నిర్భయంగా మతం, జాతి, కులం, కమ్యూనిటీ భాష లేదా ఏదైనా ప్రేరేపనల ప్రభావానికి లోను కాకుండా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా కుల, మత, లింగ ,వర్గ ,బేధాలు లేకుండా ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య భారతదేశాన్ని పటిష్టపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గఫర్ మియా , డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, ఆర్ఐ ప్రభాకర్, ఏఎస్ఐ వాణి, ఉపాధ్యాయులు యువజన సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సాయుధ రైతాంగ ప్రాణ త్యాగాల సాక్షిగా సిపిఎం పోరాటాలు

**- సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం...**
**- కొల్చారం మండలం రంగంపేటకు చేరిన అమరవీరుల జ్యోతి యాత్ర....**



మెదక్ జిల్లా ప్రతినిధి, జనవరి 25
( జనసముద్రం న్యూస్):-
ప్రజా సమస్యల పరిష్కారానికై సాయుధ రైతాంగ పోరాటాలు చేసిన అమరుల సాక్షిగా నేడు సిపిఎం పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తుందని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మల్లేశం అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సీపీఎం 4వ మహాసభల సందర్భంగా మెదక్ జిల్లాలోని కామ్రేడ్ కేవల్ కిషన్ పొలంపల్లి సమాధి వద్ద ప్రారంభమైన జ్యోతి యాత్ర కొల్చారం మండలం రాంపూర్, కిష్టాపూర్, పోతంశెట్టిపల్లి మీదుగా రంగంపేటకు చేరుకుంది. ఈసందర్భంగా సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం మాట్లాడారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా సంగారెడ్డి లో నిర్వహించే భారీ బహిరంగ సభకు బైక్ ర్యాలీగా అమరవీరుల జ్యోతి యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ యాత్ర మెదక్ జిల్లాలోని కామ్రేడ్ కేవల్ కిషన్ పొలంపల్లి సమాధి వద్ద నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీగా చిన్న శంకరంపేట, కొల్చారం మండలాల మీదుగా వెళ్తూ జోగిపేట నుంచి సంగారెడ్డికి చేరుతుందని తెలిపారు. సిపిఎం తెలంగాణ నాల్గవ మహాసభల సందర్భంగా రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై చర్చించుకోవడం జరుగుతుందని తెలిపారు. సాయిధరైతంగా పోరాటంలో అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారని అమరుల సాక్షిగా అమరవీరుల జ్యోతిని ప్రారంభించడం జరిగిందన్నారు. దేశ, రాష్ట్ర సమస్యల మీద సీపీఎం పోరాటంచేయడంతో నేడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని తెలిపారు. అలాగే కామ్రేడ్ కేవల్ కిషన్ పోరాటాస్ఫూర్తిని మెదక్ జిల్లాలో కొనసాగిస్తామని ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణంతో గ్రామాల రూపురేఖలు మార్పు: ఎమ్మెల్యే పాయం.

### -సుమారుగా 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం



జనసముద్రం న్యూస్, పినపాక, జనవరి 25.
అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్నపథకాలుఅందుతాయని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల పర్యటనలో భాగంగా జనంపేట గ్రామ పంచాయితీ, ముకుందాపురంలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాల కోసం ఎన్నో ఉత్తమమైన పథకాలను ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ప్రతి ఒక్కరికి అద్భుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమానికి పినపాక తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, పొట్లపల్లి మాజీ సర్పంచి కళ్యాణి, భూపాలపట్నం మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, బండారు సాంబయ్య, నవాతి శ్రీను, పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు






జనసముద్రం న్యూస్ జైపూర్ జనవరి 25: 15వ జాతీయఓటరుదినోత్సవంజనవరి 25న పురస్కరించుకొని జైపూర్ మండల తహసిల్దార్ వనజ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయం లో ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఓటర్ ప్రాముఖ్యతను తెలిపే విధంగా ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులు అందజేశారు,
ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వనజ రెడ్డి, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ విద్యాసాగర్, ఐకెపి ఎపిఎం రాజ్ కుమార్, మహిళ స్వయం సహాయక బృందాల మహిళలు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram